# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



సోమవారం 24, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు




2వ పేజీలో...

## పాకిస్తాన్ దుమ్ము దులిపిన ఇండియా

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లో సెమిస్ కు చేరిన భారత్

పాక్ పై ఆరు వికెట్ల తేడాతో ఇండియా విక్టరీ

సెంచరీ తో చెలరేగిన విరాట్ కోహ్లీ

ప్రతిష్ఠాత్మక ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ ను తిలకించేందుకు టీవీలకే పరిమితమైన అభిమానులు

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:

# కదిలిన జివర్తి పునాది

## బ్రాండ్ మొక్కజొన్న సాగులో... బడా స్కాం

నకిలీ మొక్కజొన్న విత్తనాల కుంభకోణంపై మంత్రి తుమ్మల ఆరా

జివర్తి కక్కుర్తితో.. బ్రాండ్ మొక్కజొన్న సాగు రైతుల కుదేల్

బహుళ జాతి కంపెనీల పేరుతో ఏజెన్సీలో బడా మోసానికి జివర్తి బడా స్కెచ్

జివర్తి బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాలు దందాపై కలెక్టర్ సీరియస్

బ్రాండ్ మొక్కజొన్న దందాపై విచారణ జరపాలని ఆర్డీవో, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు

ఏజెన్సీ చట్టాల వలన రైతులతో అగ్రిమెంటు చేయలేకపోయామన్న జివర్తి

ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూముల కొనుగోలు ఎలా చేసారనీ జివర్తి బ్రాండ్‌ను ప్రశ్నిస్తున్న గిరిజన సంఘాలు

జివర్తి మాటే బ్రాండ్ అటూ గిరిజన రైతులకు కోట్ల రూపాయల కుచ్చుటోపీ

తెరపైకి మరో మాయగాడు

మన్యం హైటెక్ మొక్కజొన్న దందా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : ప్రభాతవార్త :** వాజేడు,వెంకటాపురం మండలాలలో గడచిన కొద్ది రోజులుగా జివర్తి బ్రాండ్ మొక్కజొన్న విత్తనాలతో మొక్కజొన్న సాగు చేసి ఆర్థికంగా నష్టపోయి కన్నీటి పర్యంతమవుతున్న గిరిజన రైతుల గోడుపై వార్త శీర్షిక వరుస కథనాలపై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ దృష్టి సారించారు. దీంతో జివర్తి పునాదులు కదులుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన రైతుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ముందడుగు వేశారు. ఆర్డీవో, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నకిలీ మొక్కజొన్న బ్రాండ్ విత్తనాల సాగుతో నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని, రైతులకు విత్తనాలు అందజేసిన ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించి,వీలైనంత త్వరగా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు సమాచారం.

ఈ క్రమంలో బహుళ జాతి కంపెనీల బ్రాండ్ మొక్కజొన్న సాగులో రైతులతో కుదుర్చుకున్న ఒప్పంద పత్రం ఎక్కడ అని ప్రశ్నించిన రైతులను, రైతు సమస్యలపై స్పందించిన నాయకులపై అధికారుల దగ్గర రైతులను ప్రజా సంఘాల నాయకుల వ్యక్తిత్వం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. కలెక్టర్ ఆదేశాలతో జివర్తి






వార్త ఎఫెక్ట్

2వ పేజీలో...

# ఇక్కడ నేనే.. సుప్రీం

## నా నియోజకవర్గంలో ఇతరుల పెత్తనాన్ని సహించను



అశ్వారావుపేట-ప్రభాతవార్త తన నియోజకవర్గంలో ఇతరుల పెత్తనాన్ని సహించబోనని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె.ఆదినారాయణ ఆసక్తికర వ్యాఖ్య చేశారు. ఆదివారం సాయంత్రం ఇక్కడి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన విలక్షణ ప్రసంగం ఆలోచింపజేసేదిగా ఉంది. పట్టణంలోని రింగ్ విస్తరణ నేపథ్యం అధికార కాంగ్రెస్‌లో కాస్త అసందిగ్ధ వాతావరణాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. రోడ్ మధ్య నుంచి 33 అడుగుల మేర మార్క్ చేసి, డ్రెయిన్

2వ పేజీలో...

రింగ్‌రోడ్ సెంటర్‌లో సూపర్‌ఎలివేషన్ అనివార్యం

33 అడుగుల వెడల్పుతో మార్కింగ్ ఇవ్వాలి

అధికారులు తమ పరిధులు తెలుసుకోవాలి

ఇది ప్రజా ప్రయోజనం కోసం మాత్రమే

పొంగులేటి ఆదరణే నన్నింతటివాణ్ణి చేసింది

ఎంఎల్ఏ జారె ఆసక్తికర వ్యాఖ్యలు



2వ పేజీలో...

## అటవీశాఖ అధికారుల ఆటవిక చర్య

దాడికి కారణం అయిన అటవీ శాఖ అధికారుల పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

చర్ల అటవీ శాఖ అధికారినీ సస్పెండ్ చేయాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

ఈ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ కి.ఎస్సి ఎస్టీ కమిషన్ లకు ఫిర్యాదు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి

## టిజి సెట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



16వ పేజీలో...




# కదిలిన జివర్తి పునాది

**(మొదటి పేజీ తరువాయి..)**

బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్లలో వణుకు...జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం ఆర్డీవో, వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన సమావేశానికి ఉరుకుల పరుగుల మీద బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్లు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆర్డీవో, వ్యవసాయశాఖ అధికారులు బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్గనైజర్లు తాము మొక్కజొన్న విత్తనాలు అందజేసిన రైతులకు, తమకు(ఆర్గనైజర్లకు) మధ్య ఎటువంటి ఒప్పంద పత్రం లేదని తెలిపినట్టు సమాచారం. ఒప్పంద పత్రం లేకుండా బ్రాండ్ మొక్కజోన్న విత్తనాల సాగుకి రైతులకు ఎలా అందజేశారని అధికారులు ప్రశ్నించగా... దానికి సమాధానంగా జివర్తి అండ్ టిమ్ ఏజెన్సీ చట్టాల ఉన్నందువలన ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు అగ్రిమెంట్ ఇవ్వడం కుదరదలేదని అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. నకిలీ మొక్కజొన్న బ్రాండ్ విత్తనాలతో రైతులను మోసం చేసినట్లు తేలితే, నకిలీ మొక్కజొన్న బ్రాండ్ విత్తనాల పంపిణీదారులపై పీడీ యాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులు ఆదేశించినట్లు వినికిడి. బహుళ జాతి కంపెనీలతో.. జివర్తి బ్రాండ్ చీకటి ఒప్పందాల చిట్టా ఎక్కడ...? బహుళ జాతి కంపెనీల లొసుగులను అడ్డం పెట్టుకొని, ఏజెన్సీ చట్టాలను బహుళ జాతి కంపెనీల ప్రతినిధులకు బూచిగా చూపిస్తూ జివర్తి బ్రాండ్ చేస్తున్న నకిలీ మొక్కజొన్న విత్తనాలు దందా ఎపిసోడ్ మంచి రసకందాయంలో పడింది. రైతుల పేరు వేల ఎకరాలలో జివర్తి బ్రాండ్ పేరు మీదనే విత్తనాల కంపెనీలతో లావాదేవీలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బహుళ జాతి కంపెనీలతో జివర్తి అండ్ టిమ్ చీకటి ఒప్పందంతో రైతులను నట్టేట ముంచుతూ కొన్ని సంవత్సరాలుగా గోదావరి పరివాహక ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండల ప్రాంతాలలో ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నష్టపరిహారం కాజేస్తున్నట్టు తెలుస్తోంది. కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న ఈ విత్తన ఉత్పత్తి దందాలో అధిక లబ్ధి పొందింది జివర్తి బ్రాండ్ అండ్ టిమ్ అని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలతో తెలుస్తుంది. ఈ క్రమంలో ఔత్సాహిక గిరిజన యువకులు మన్యంలో బహుళ జాతి కంపెనీలతో.. జివర్తి బ్రాండ్ చీకటి ఒప్పందాల చిట్టా ఎక్కడ...? అని ప్రశ్నిస్తున్నారు. నేనే ఓ బ్రాండ్..మా మాటే బ్రాండ్... నకిలీ మొక్కజొన్న విత్తనాలు సాగుతూ నష్టపోయిన రైతులకు పక్షాన కలెక్టర్ ఉన్నతాధికారులను విచారణకు ఆదేశించిన క్రమంలో బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాల పంపిణీదారు జివర్తి పలువురు దగ్గర... వ్యవసాయశాఖ మంత్రి మావాడే అంటూ... మన్యంలో నా మాటే శాసనం అంటూ... మా బ్రాండ్ మొక్కజొన్న దందాకు వద్దే లేదంటూ... నేనే ఓ బ్రాండ్..మా మాటే బ్రాండ్... అంటూ వెంకటాపురం (నూగూరు) మండలంలో రాజకీయ దళారి జివర్తి బ్రాండ్ మాటలు వెంకటాపురం (నూగూర్)లో చక్కర్లు కొడుతున్నాయి. అమాయక రైతుల గోసపుచ్చుకుంటూ మన్యంలో బరితెగించి నజివర్తి బ్రాండ్ తన స్వలాభం కోసం వ్యవసాయ శాఖ మంత్రి పేరును బదనాం చేస్తూ మచ్చ లేని వ్యవసాయశాఖ మంత్రికే ..మచ్చ తెస్తున్న బాండ్ మొక్కజొన్న ఏజెంట్ జివర్తి బ్రాండ్ నకిలీ విత్తనాల దందాపై వ్యవసాయ శాఖ మంత్రి దృష్టి సారించాలనీ రైతులు మొరపెట్టుకుంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఈ దందాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి సారిస్తే తప్ప వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాలలో బ్రాండెడ్ మొక్కజొన్న విత్తనాల సాగుతో నష్టపోతున్న రైతులకు కొంతైనా న్యాయం జరిగే అవకాశం ఉందని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వేడుకుంటున్నారు

# ఇక్కడ నేనే సుప్రీం

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్మించాలనే నిర్ణయం అందరి ఆమోదంతోనే జరిగిందని, కానీ మధ్యలో ఒక ప్రముఖుని పేరువాడుకుని సాక్షాత్తూ ఇద్దరు అధికారులు రాజకీయాలు చేసేందుకు యత్నించి భంగపడ్డారంటూ కార్యకర్తలు గుసగుసలాడుతున్న పరిస్థితుల్లో జారె తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతని సంతరించుకున్నాయి. ఆయన ఇంకేమన్నారో చూద్దాం. తనని నమ్మి ఇన్నిలక్షల మంది ప్రజలు తనకు ఓటు వేశారని, ఇక్కడ తానే సుప్రీం అని, సుప్రీం అంటే తానేదో గొప్పవాడిననే అర్థం కాదని, ప్రజలందరి అవసరాలు తీర్చడానికి తనకు తిరుగులేని అధికారం ఇచ్చారనేది దానికి నానార్థమని ఎంఎల్ఏ చెప్పుకొచ్చారు. తన ప్రజల అవసరాలేమిటో తనకు తెలుసునని, ఈ ప్రజాహిత కార్య సాధనా యజ్ఞంలో అడ్డగోలుగా ఎవరు వేలుపెట్టినా, అందుకు హేతుబద్ధత లేకపోతే మాత్రం, తాను సీరియస్‌గా స్పందిస్తానని సున్నితంగా హెచ్చరించారు. తనకు తెలియకుండా తన నియోజకవర్గంలో "అనవసరపు వేళ్ళు" ఎప్పుడు కనిపించినా సహించేది లేదని తేల్చిచెప్పారు. తన దృష్టిమొత్తం ప్రస్తుతం అభివృద్ధి సాధనమీదే ఉందని, నియోజకవర్గ ప్రధాన స్థానమైన అశ్వారావుపేట పట్టణాన్ని ఆధునీకరించడానికి శాయశక్తులా శ్రమిస్తున్నామని, ఇందులో ముఖ్యమైంది సెంట్రల్ లైటింగ్ వ్యవస్థని విజయవంతంగా తీసుకురావడమన్నారు. డ్రెయిన్‌లు పూర్తిచేసి, మధ్యలో డివైడర్లు లైటింగ్ అదేవిధంగా డ్రెయిన్‌టుడివైడర్ బిటి రహదారుల నిర్మాణానికి అవసరమైన నిధులను తేవడం తనముందున్న కర్తవ్యమన్నారు. ఇందుకోసం అలుపెరుగకుండా శ్రమిస్తున్నానని ఆయన వివరించారు. అలానే మున్సిపల్ కార్యాలయ భవనం, పోలీస్ స్టేషన్, అధునాతన ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్, ఇండోర్‌స్టేడియం, వంటి నిర్మాణాలు అత్యవసరమని జారె పేర్కొన్నారు. తనతోపాటు కాంగ్రెస్ వాదులంతా కలిసి పనిచేసి ప్రజలకు సేవ చేయాలి తప్ప, వర్గాలంటూ కాలయాపన చేస్తే సరికాదని హితవు పలికారు. తత్తిమా ప్రముఖులంటే తనకు ఎనలేని గౌరవమున్నప్పటికీ, తనను ఈ స్థానంలో నిలిపింది మాత్రం కేవలం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డే కాబట్టి ఆమేరకు తాను విశ్వాసపాత్రుడిగా ఉండటం నైతికమని కూడా ఈ సమావేశంలో ఆదినారాయణ కుండబద్దలు కొట్టి మరీ చెప్పడం గమనార్హం. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో పార్టీ కమిటీల నియామకం జరుగుతుందని, ప్రభుత్వ సేవలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన అవసరం కార్యకర్తల మీద ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలనుంచి క్యాడర్‌తో పాటు సీనియర్లు కూడా హాజరయ్యారు.



# పాకిస్థాన్‌ను దుమ్ము దులిపిన ఇండియా

**ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లో సెమిస్ కు చేరిన భారత్**

**పాక్ పై ఆరు వికెట్ల తేడాతో ఇండియా విక్టరీ**

**సెంచరీ తో చెలరేగిన విరాట్ కోహ్లీ**

**ప్రతిష్టాత్మక ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ ను తిలకించేందుకు టీవీలకే పరిమితమైన అభిమానులు**

**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

ఐ సి సి ఛాంపియన్స్ ట్రోఫీ లో ఆదివారం జరిగిన ప్రతిష్టాత్మకమైన ఇండియా, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ల్లో పాకిస్థాన్ ను ఇండియా దుమ్ము దులిపింది. ఆరు వికెట్ల తేడాతో ఇండియా గ్రాండ్ విక్టరీ భారత్ ,పాకిస్తాన్ మ్యాచ్ అనగానే అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొని ఉంటుంది. మధ్యాహ్నం ప్రారంభమైన సమయం నుంచి మ్యాచ్ గెలిచే వరకు క్రికెట్ అభిమానులు టీవీలకు హతుక్కుపోయారు . ఈ మ్యాచ్ లో ఇండియా వార్ వన్ సైడ్ గా నిలిచింది. విరాట్ సూపర్ సెంచరీతో చెలరేగి జట్టు విజయానికి కీలకపాత్ర పోషించారు. తన క్రికెట్ కెరియర్లో 82వ సెంచరీని నమోదు చేసుకొని చరిత్ర సృష్టించారు. పాకిస్తాన్ జట్టుపై 6 వికెట్ల తేడాతో టీమ్ ఇండియా విజయకేతనం ఎగరేసింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఇండియా సెమిస్ కు చేరింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ ను 50 ఓవర్లకు గాను 241 పరుగులకే కట్టడి చేసిన పాక్ ను ఆల్ అవుట్ చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన ఇండియా ఆడుతూపాడుతూ 42.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేదించింది. 244 పరుగులు చేసి ఇండియా ఘన విజయం సాధించింది. రోహిత్ వెంటనే ఔటైనా గిల్, విరాట్, శ్రేయస్ విజయానికి తోడ్పాటు అందించారు. లాస్ట్ బాలు బౌండరీకి తరలించడంతో ఇండియాను విజయతీరాల్లోకి చేర్చడమే కాకుండా కోహ్లీ తన 82వసెంచరీని పూర్తి చేసుకున్నారు. ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ ను తిలకించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభిమానులు టీవీల ముందే తిష్టి వేశారు. ఇండియా గెలవాలని క్రికెట్ అభిమానులు ప్రార్థనలు చేశారు. మరో మ్యాచ్ మార్చి రెండో తేదీన న్యూజిలాండ్ తో ఇండియా తలపడనుంది.

# అటవీశాఖ అధికారుల ఆటవిక చర్య





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**

అటవీశాఖ అధికారుల్లో కర్కశత్వం రాజ్యమలు తోంది. తాము మనషులమనే విషయాన్ని మరచి అందరు తలదించుకునేలా కొందరు అటవీశాఖ అధికారులు ప్రవర్తించిన తీరు అటవీ ఆ శాఖకు మాయని మచ్చ తెచ్చేలా వుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల రేంజ్ సుబ్బంపేట బీట్ పరిధిలో జరిగిన ఇది ములుగు జిల్లా వెంకటాపురం మండలం యాకన్నగూడెం గ్రామం గిరిజనుడు పై మానవత్వం మరిచి దాడికి దిగి ఆటవిక చర్యకి పూనుకున్న అటవీశాఖ అధికారుల తీరు జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. విషయం పూర్వాపరాలోకి వెళితే అడవికి వెళ్లిన గిరిజనుడిని అటవీ శాఖా సిబ్బంది పట్టుకొని విచక్షణ రహితంగా కొట్టినట్లు బాధితుడు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పైన ఆదివాసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నన్ను వదిలేయండి అంటూ కాళ్ళు పట్టి వేడుకున్న ఆ వృద్ధుడి పైన ఏ మాత్రం కనికరం చూపలేదని బాధితుడు కన్నీళ్ల పర్యంతమవుతు తన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన లుంగీని సైతం లాగి తన ముఖం పైన కప్పి రాక్షస క్రీడని తలపించేలా బూట్ కాలుతో తన్నడం, గుద్దిన చోటే పిడి గుద్దులు పదే పదే కొట్టడంతో బాధితుడు ప్రాణాప్రాయ స్థితిలోకి జారుకున్న ఆ గిరిజనుడిని తన ఇంటి ముందున్న రోడ్డు పైన వదిలేసి వెళ్లినట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు. తాము తీవ్రంగా కొట్టినట్లు అటవీ శాఖా సిబ్బంది కుటుంబ సభ్యులతో చెప్పడం విశేషం. తన కుటుంబ పోషణ కోసం పాల్వంచ పట్టణంలో ఒక భూ స్వామి దగ్గర పని చేస్తున్న కోరం సమ్మయ్య తన కొడుకు వివాహం కోసం తన స్వస్థలానికి వచ్చినట్టు తెలుస్తోంది. తన కుమారుడి వివాహం సోమవారం ఉందని బాధితుడి భార్య తెలుపుతూ ఉన్నది. చర్ల మండల అటవీశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి..అటవీ శాఖా అధికారులు ఆదివాసీల పైన వరస దాడులకు పాల్పడుతూ ఉన్నారని ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, పూనెం సాయి ఆరోపించారు. ఆదివారం అటవీ శాఖా అధికారుల చేత దాడికి గురై గాయాల పాలైన ఏకన్నగూడెం గ్రామానికి చెందిన కోరం సమ్మయ్య ను పరామర్శించారు. సమ్మయ్య ను, కుటుంబ సభ్యులను పూర్తి వివరాలు అడికి తెలుసుకున్నామని ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. అడవికి వెళ్లిన ఆదివాసి పైన అటవి శాఖా అధికారులు మూడు పక్కటెముకలు విరిగేలా అత్యంత పాశవికంగా దాడి చేయడం హేయమైన దుశ్చర్య అని మండిపడ్డారు. ఒకవేళ సమ్మయ్య తప్పు చేస్తే శిక్షించడానికి న్యాయ వ్యవస్థలు ఉన్నాయని, కొట్టడానికి అటవీశాఖ అధికారులకు అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరిచ్చారని అటవీశాఖ అధికారుల తీరును ప్రశ్నించారు. తనని వదిలే యమని ఎంత ప్రాదేయ పడిన కనికరం చూప కుండా దాడి చేయడం అమానవీయ చర్య అన్నారు. ఆదివాసీలు శతాబ్దాలుగా అడవిని కాపా డితే అటవీ శాఖా ఉద్యోగులు కంచే చేను మేసి నట్టు అడవిని అమ్ముకుంటున్నారు అని విమర్శిం చారు. ఈ అమానవీయ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ ని, ఎస్సి ఎస్టీ కమిష్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు నర్సింహా మూర్తి, శంకర్, సాయి తెలిపారు. సమ్మయ్య కుటుంబం రోడ్డు పడిందని, నష్టపరి హారంగా 10 లక్షలు ఇవ్వాలని ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు... కోరం సమ్మయ్య కు న్యా యం జరగక పోతే చర్ల రేంజ్ ఆఫీస్ ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపిస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏఎన్ఎస్ మండల అధ్యక్షులు కుంజ మహేష్, వాసం నారాయణ పాల్గొన్నారు..

# కామేపల్లిలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సాంప్రదాయబద్ధంగా పూజలు, మహా భోగ్ బండారో**

**సేవాలాల్ ఆలయ స్థలదాత వీరబోయిన**

**మదారు,లక్ష్మీ దంపతులకు ఘన సత్కారం**

**సేవాలాల్ మహారాజ్ సేవలు ఎన్నటికీ మరువలేనివి...**

**అనతి కాలంలోనే సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం**

కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లిలో ఆదివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బంజారా గిరిజనులు, భక్తులు, గ్రామస్తుల భాగ్యస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఆంగోత్ రమేష్ సాధు,భూక్యా శ్రీను నాయక్,ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, జర్పుల రామారావు,అజ్మీర





హరినాయక్, మాజీ ఎంపీపీ మాలోతు సరిరామ్ నాయక్, ఎల్హెచ్పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, జిల్లా మహిళా నాయకురాలు బానోతు సుజాత మంగీలాల్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్,జగదాంబ మాతాకు పూజలు నిర్వహించి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.మహా భోగ్ బండారో నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి అవసరమైన విలువైన స్థలాన్ని వితరణగా అందించిన రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వీరబోయిన మాదారు, లక్ష్మీ దంపతులను శాలువా కప్పి



ఘనంగా సన్మానించి వారి దాతృత్వాన్ని ప్రశంసించారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు.వారిని ఆదర్శంగా తీసుకొని ఆధ్యాత్మికత జీవనంలో బంజారా గిరిజనులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనతి



కాలంలోనే కామేపల్లిలో సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని నిర్మించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.తొలుత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మహిళలు, యువకులు, బంజారా గిరిజనులు సాంస్కృతి, సాంప్రదాయాలు చాటిచెబుతూ గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ, నృత్య ప్రదర్శన, కోలాట ప్రదర్శనలు నిర్వహించారు.ఆయా ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరించాయి.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు.అభిమానంతో పూల వర్షం కురిపించారు.పండుగ వాతావరణంలో కోలాహాలంగా నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, అజ్మీర రాజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ అజ్మీర లక్ష్మణ్, భూక్యా సీతారాములు, భూక్యా సుమన్ నాయక్, సపావట్ కిషన్ నాయక్, అజ్మీర మాన్సింగ్, జర్పుల కృష్ణ, అజ్మీర రమేష్, అజ్మీర కృష్ణ నాయక్, బాదావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాద బిజెపి విధానాలను తిప్పి కొట్టండి....

**దళితులంతా ఐక్యం కావాలి...**

**దళితులపై వివక్ష ఇంకెన్నాళ్లు..**

**కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ**

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :

దళితులపై ఇంకెన్నాళ్లు వివక్ష కొనసాగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ అన్నారు.మండలంలోని రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ పాలేరు డివిజన్ సదస్సు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని నాయుడుపేట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ ప్రారంభించారు. నాయుడుపేట చౌరస్తా నుంచి రాంలీలా ఫంక్షన్ హాల్ వరకు భారీ జన సందోహంతో కెవిపిఎస్ జిందాబాద్ అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది.అనంతరం రామ్ లీలా ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆత్మగౌరవం,సమానత్వం,కుల నిర్మూలన అనే లక్ష్యాలతో ఏర్పడిన సంఘం కెవిపిఎస్ అని తెలిపారు.కెవిపిఎస్ రాష్ట్రంలో వేలాది గ్రామాల్లో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై అంటరానితనంపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత కెవిపిఎస్ కు ఉందన్నారు.ఆలయ ప్రవేశాలు,రెండు గ్లాసుల విధానం,గ్రామాల్లో కులం పేరుతో వివక్ష ఇలా అనేక ఘటనలపై కెవిపిఎస్ ఎప్పటికప్పుడు



అగ్రకుల అధిపత్యాన్ని చీల్చి చెండాడుతూ దళితులకు అండగా ఉందన్నారు.స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితవాడలు అత్యంత దుర్భరంగా పరిస్థితిలో ఉన్నాయని ఎస్సీ జనాభా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయల కేటాయించి దళితవాడల అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు.ఈ దేశంలో ఎస్సీలకు సెంట్ భూమి లేకుండా చేసింది బ్రాహ్మణ ఆధిపత్యమే అన్నారు.ఈ దేశంలో దళితులు వెనుక పడటానికి ప్రధాన కారణం మనువాదమే నన్నారు. దళితులంతా ఐక్యమై మనువాదులపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ మాట్లాడారు. మనుషులంతా సమానమేనని ఎటువంటి వివక్ష లేకుండా సోదర భావంతో మెలగాలని పిలుపునిచ్చారు.బిజెపి అధికారం చేపట్టాక మనస్మృతిని తిరిగి అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు.వర్గీకరణ పేరుతో దళితుల మధ్య వైశ్యమ్యాలు సృష్టించి పబ్బం గడుపుకునేందుకు కుట్రలు పన్నుతుందని విమర్శించారు. దళితులంతా ఐక్యమై మతోన్మాద బిజెపిని గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని



పిలుపునిచ్చారు.లాల్ నీల్ జెండాలు ఏకం కావాలని,కమ్యూనిస్టులు,అంబేద్కరిస్టులు ఏకమైతే మతోన్మాద ఆగడాలు చెల్లవని తెలిపారు.రాబోయే రోజుల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినూత్నమైన పోరాటాలు నిర్వహించి సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా కృషి చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తామన్నారు.ప్రైవేట్ రంగంలో కూడా కుల వివక్ష పై పోరాటాలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.అనంతరం 25 మందితో పాలేరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పగిడి కత్తుల నాగేశ్వరరావు కొమ్ము శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లాల ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్,ఐద్వా రాష్ట్ర నాయకురాలు మాచర్ల భారతి,ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ,బండి పద్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, వ్యకాస నాయకులు నంద్ర ప్రసాద్,బోట్ల సాగర్, చిరంజీవి,దాసరి మహేందర్,రాము వెంకట్రావు,అరేంపుల ఉపేందర్,స్టాలిన్,భాస్కర్, గోపి,జానకి రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా తెలంగాణ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష

వైరా,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం వైరాలోని గురుకుల పాఠశాలలో నిర్వహించారు. 399మంది విద్యార్థులు ప్రవేశ రీక్షలు పాల్గొన్నారు. ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని పాఠశాల చీఫ్ సూపరింటెంట్ బి.రమ తెలిపారు. గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రానికి విద్యార్థులు ఉదయం 10గంటలకు చేరుకున్నారు. 11 గంటలకు పరీక్ష నిర్వహించారు.

## నేరాలు-దారుణాలు

## నేడు మర్రిగూడెంలో దేవాలయాల నిర్మాణ పనులకు శ్రీకారం

కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి,ముత్యాలమ్మ తల్లి ఆలయం, బొడ్రాయి కి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్మాణ కమిటీ, గ్రామస్తులు, దేవేండ్ల నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న సుజాత అభిమానులు

వైరా,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత శంకర్ ద్వితీయ కుమారుని నిశ్చయ తాంబూలాల వేడుక సిద్దిపేటలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు. వైరా ఆర్యవైశ్య నాయకులు గ్రంధి ప్రవీన్, ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొణతం ఉమాశంకర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గొండేల రవికుమార్, బండారు కృష్ణారావు పాల్గొని ఆశీర్వదించారు.

## కుటుంబానికి ఆర్థిక సాయం

వైరా,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో కొండకొడిమ గ్రామానికి చెందిన కనకాంబరం అనారోగ్యంతో మృతి చెందాడు. చనిపోయిన ఆయన కుటుంబంలో నిత్యవసర సరుకులు లేక ఇబ్బందిపడుతున్న ఆర్థిక స్తోమత లేని కుటుంబానికి సరుకులు నిమిత్తం రూ.3వేలను లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా ఆదివారం ఆమె కుటుంబానికి అందించాల్సిందిగా దివ్యాంగురాలు అంజలి ద్వారా అందజేశారు. ఈకార్యనకమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు,కోశాధికారి మరికంటి రాంగోపాల్, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, లయన్స్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, రంగా సత్యనారాయణ, పులి కృష్ణార్జున్‌రావు, మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు.

## పింగలి శ్రీపాల్‌రెడ్డి గెలుపుతోనే సమస్యల పరిష్కారం

బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



ఈ నెల 27న జరిగే నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్‌టియు అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ శాఖ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ అన్నారు. మీ అమూల్యమైన ఓటును సీరియల్ నెంబర్ 16లో పింగలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. వారిని గెలిపిస్తే హామిలను నెరవేరుస్తారని, సిపిఎస్ రద్దు, 2003ఉపాధ్యాయులకు ఓపిఎస్ వర్తింపు, మంచి ఫిట్‌మెంట్‌తో కూడిన పిఆర్‌సి, క్వార్టర్లీ ప్రమోషన్లు, ఏకీకృత సర్వీస్ నిబందనలు, ఉపాద్యాయ అద్యాపకులు, కాంట్రాక్ట్ టీచర్లకు నూతన హెల్త్‌కార్డులు, టైంటేబుల్ మార్పు వంటి హామిల అమలుకై కృషిచేస్తారని తెలిపారు.

## ఆల్ ఇండియా లెవల్ సిల్వర్ మెడల్ అందుకున్న అంజయ్య

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

గత రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటిలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎస్.పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ వారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకొని ఈ నెల 10నుండి 15వరకు ఝార్ఖాండ్ రాష్ట్రం రాంచిలో జరిగిన 68వ ఆల్‌ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో యాంటీ సబటేజ్ చెకరూమ్ సెర్చ్ విభాగం విఐపి, వివిఐపి ఉండే నివాసంలో ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసే విధానంలో తెలంగాణ రాష్ట్రం తరుపు అందజయ్య సిల్వర్ మెడల్ సాదించారు.

# కాలులేని కృత్రిమ కాలును అమర్చేందుకు కసరత్తులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం, రోటరీ ట్రస్ట్ ఖమ్మం రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అదేవిధంగా స్పాన్సర్ ఏకం యు ఎస్ ఏ వారి ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు ఒక కాలు లేక రెండు కాళ్లు కోల్పోయినటువంటి వారికి ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇవ్వటానికి సంబంధిత కొలతలు తీసుకోవడం జరిగింది. కార్యక్రమానికిముఖ్య అతిధులుగా పసుమర్తి రంగారావు, సుధాకర్, పలివేల భూషణ్ రావు, ఖమ్మం క్లబ్ నుంచి వచ్చి హాజరయ్యారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి సుమారుగా 90 మంది లబ్ధిదారులు హాజరయ్యారు. వారి వద్ద నుండి నిపుణులు సంబంధిత కోల్పోయిన కాలు కొలతలు స్వీకరించడం జరిగింది.వారికి ఆర్టిఫిషియల్ లిమ్స్ ఈ మార్చ్ నెలాఖరులోపు ఇస్తామని తెలియజేశారు.కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెన్స్ వీరయ్య, రాంబాబు, రఫీ,జక్కం వేణుగోపాల్ రావు,ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ నలిని, అదే విధంగా ప్రస్తుత అధ్యక్షులు బాలాజీ రావు, సెక్రటరీ విద్యాసాగర్, ప్రెసిడెంట్ నామిని అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ ఫాస్ట్ ప్రెసెంట్ రఫీ, ప్రెసిడెంట్ నామిని అజీమ్, పాస్ట్ సెక్రెటరీ శేషు కుమార్, అదేవిధంగా సభ్యులు చలపతి, రామకృష్ణారెడ్డి, కొత్తా రామకృష్ణ, కోదుమూరు రామకృష్ణ, ప్రసాద్ ,జకరయ్య, విక్టోరియా వరలక్ష్మి,హరి ప్రసన్నకుమార్, తదితరులు హాజరై విజయవంతం చేశారు.



# మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :

మీ కోసం మేమున్నాం టీం చర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 169 వ వారంకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా... ఇర్వ లాలయ్య, ఇర్వ అచ్చమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో ఆదివారం మధ్యాహ్నాం చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్, తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 300 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ గత 169 వారాలుగా జరుపుతున్న ఈ మహాయజ్ఞం కు సహకరిస్తూన్న దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, ప్రతాప్, ఉమ్మలేటి మల్లికార్జునరావు, దొడ్డ ప్రభుదాస్, ధనుకొండ చిన్నారి, వానపల్లి శ్రీను, కొమారి శ్రీను, విశ్వనాథం, ఎర్రయ్య, చింతల రాము, భద్రం, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్స్ బి.ఆర్కిటిక్ లో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని ప్రభంజనం

## -96.70 సాధించిన శ్రీ భవ్య......!

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



జేఈఈ మెయిన్స్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయం పరంపర కొనసాగుతుంది. ఆదివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆర్కిటిక్ విభాగ ఫలితాలలో భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల విద్యార్థిని శ్రీ భవ్య 96.70 సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ.. గతంలో ప్రకటించిన జేఈ మెయిన్స్ లో 90, 87 పర్సంటేజ్ లు సాధించి జిల్లాలోనే లిటిల్ విద్యాసంస్థలు అగ్రస్థానంలో నిలిచాయని,ఆదివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆర్కిటిక్ విభాగంలోనూ లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని అత్యధిక పర్సంటేజ్ సాధించి భద్రాచలం కీర్తి ప్రతిష్టలను పెంచిందని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని ఆ ఫలితాలే నేడు విద్యార్థులు సాధిస్తున్న విజయాలని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లుగా పాఠశాల విద్య లోనైన కళాశాల విద్యలోనైనా దేశ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలోనైనా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలదే పైచేయని అన్నారు. 96.70 సాధించిన శ్రీ భవ్యాను ఈ విజయానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని తల్లిదండ్రులను కూడా కళాశాల ఆవరణలో అభినందించారు. మెయిన్స్ లో వచ్చిన ఫలితాల ఉత్సాహంతో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కో.కన్వీనర్ కుటుంబాన్ని పరామర్శించిన రేగా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా కుటుంబసభ్యులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరామర్శించారు. ఆ పార్టీ కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా సతీమణి, గజలక్ష్మి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న రేగా కాంతారావు ఆదివారం దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న ఆయన నివాసానికి వచ్చి పరామర్శించారు. హైద్రాబాద్ చికిత్స నిమిత్తం వెళ్తున్న ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దని, అన్ని వేళలా అండగా ఉంటామని ఆ కుటుంబానికి ఆయన భరోసా ఇచ్చారు.






# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి



ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# భద్రాచలం అసెంబ్లీ బీ.బ్లాక్ అధ్యక్షురాలిగా జాస్తిగంగాభారతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీ.బ్లాక్ అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన జాస్తిగంగాభారతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం ఆదివారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా జాస్తి గంగాభారతి మాట్లాడుతూ .. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, అగ్రనాయకులు, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలక లంబ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్నలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ముగిసిన కోలిండియా స్థాయి అథ్లెటిక్స్

- పోటాపోటీగా తలపడిన క్రీడాకారులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరుగుతున్న కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆదివారంతో విజయవంతంగా ముగిశాయి. రెండవ రోజు క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.

- 1500 మిటర్స్(వుమెన్స్)
బంగారు పతకం : అనిమా కుజుర్, ఎస్ఈసిఎల్
వెండి పతకం : మనీషా హెమ్ర్బామ్, ఈసిఎల్
కాంస్య పతకం : లతా గుప్తా, ఎన్‌సిఎల్

- 200 మిటర్స్(వుమెన్స్)
బంగారు పతకం : ప్రియా ఒరమ్, ఎంసిఎల్
వెండి పతకం : డాక్టర్ సుధిశ్న మండల్, ఈసిఎల్
కాంస్య పతకం : త్రిప్తి పూరీ,ఎన్‌సిఎల్

- 4.100 మిటర్స్(వుమెన్స్)
బంగారు పతకం : .ప్రియా ఒరమ్, ఎంసిఎల్ (గ్రూప్),
వెండి పతకం : విజయ శాంతి, సింగరేణి (గ్రూప్)
కాంస్య పతకం : త్రిప్తి పూరీ,ఎన్‌సిఎల్ (గ్రూప్)

- జావలిన్ (వుమెన్స్)
బంగారు పతకం : కడలి మాన్విత, సింగరేణి
వెండి పతకం : గంగి మింజ్, ఎంసిఎల్
కాంస్య పతకం : మీనా కుమారి, ఎస్ఈసిథఎల్

- లాంగ్ జంప్ (వుమెన్స్)
బంగారు పతకం : కమిలినీ నాయక్,ఎంసిఎల్
వెండి పతకం : ఈ.సుష్మా రాణి, సింగరేణి
కాంస్య పతకం : తేజస్విని, డబల్యూసిఎల్

- షాట్ పుట్(వుమెన్స్)
బంగారు పతకం : కడలి మాన్విత, సింగరేణి
వెండి పతకం : ఇందు బాల, ఎంసిఎల్
కాంస్య పతకం : అంగుర ధంగార్, ఈసిగఎల్

- 1000 మీటర్స్ (మెన్స్)
బంగారు పతకం : పంకజ్ ధెంగ్రే, డబల్యూసిఎల్
వెండి పతకం : బాధో మంజీ, సిసిఎల్
కాంస్య పతకం : నందు హరి, బిసిసిఎల్

- 1500 మీటర్స్ (మెన్స్)
బంగారు పతకం : వికాస్ మారండీ, సిసిఎల్
వెండి పతకం : ఎస్.క్రాంతికిరణ్, సింగరేణి
కాంస్య పతకం : మనోజ్ మంజీ, ఈసిఎల్

- 400 మీటర్స్ (మెన్స్)
బంగారు పతకం : నరేష్ బారిక్, ఎంసిఎల్
వెండి పతకం : ధనుంజయ్, సిసిఎల్
కాంస్య పతకం : కృష్ణ శ్రీవాస్, ఎస్ఈసిటఎల్

- 400 మీటర్స్ హార్డుల్స్ (మెన్స్)
బంగారు పతకం : హర్ష శర్మ, ఎన్‌సిఎల్
వెండి పతకం : నరేష్ బారిక్, ఎంసిఎల్
కాంస్య పతకం : సన్నీ శర్మ, ఎస్ఈసిఎల్

- జావలిన్(మెన్స్)
బంగారు పతకం : జై భారత్ భార్తి, ఎన్‌సిఎల్
వెండి పతకం : రాకేశ్ కాలే, డబల్యూసిఎల్
కాంస్య పతకం : కే.రమేష్, సింగరేణి

- లాంగ్ జంప్(మెన్స్)...
బంగారు పతకం : శంతను పటేల్, ఎంసిఎల్
వెండి పతకం : సిల్వ అధిత్య, సింగరేణి
కాంస్య పతకం : అవినాష్ సన్నీ బెంఘ్రు, సిసిఎల్

- షాట్ పుట్(మెన్స్)
బంగారు పతకం : కౌశిక్ మండల్, సిఎంపిడిఐ
వెండి పతకం : అధిత్య థాక్రే, డబల్యూసిఎల్
కాంస్య పతకం : రోహిత్ రాజ్ మింజ్, సిసిఎల్

- 4.100 మిటర్స్(మెన్స్) రిలే
బంగారు పతకం : .సంతు పాటియర్, ఎంసిఎల్ (గ్రూప్)
వెండి పతకం : దిప్లబ్ మిత్ర, ఈసిఎల్(గ్రూప్)
కాంస్య పతకం: అశ్రఫ్ ఖాన్, డబల్యూసిఎల్ (గ్రూప్)

- పోల్ వాల్ట్(మెన్స్)
బంగారు పతకం : రహ్మత్ అలీ, డబల్యూసిఎల్
వెండి పతకం : దినేష్ కుమార్ యాదవ్, సిసిఎల్
కాంస్య పతకం : భువన్ పాల్ సింగ్, ఎస్ఈసిటఎల్

- హమర్ త్రో(మెన్స్)
బంగారు పతకం : ప్రవీణ్ చంద్ర మిశ్ర, బిసిసిఎల్
వెండి పతకం : ఆశిష్ కుమార్, ఎన్‌సిఎల్
కాంస్య పతకం : రాజు నర్వాలే, డబల్యూసిఎల్

- హమర్ త్రో(వుమెన్స్)...
బంగారు పతకం : ఇందు బాల, ఎన్‌సిఎల్
వెండి పతకం : మున్ మున్ పాల్, బిసిసిఎల్
కాంస్య పతకం : థెరిస్సా టిగ్గా, సిసిఎల్


- 4.400 మిటర్స్(వుమెన్స్)
బంగారు పతకం : .ప్రియా ఒరమ్, ఎంసిఎల్ (గ్రూప్)
వెండి పతకం : శిల్పి సింగ్, ఎన్‌సిఎల్ (గ్రూప్)
కాంస్య పతకం : కిరణ్ కుమారి,సిసిఎల్ (గ్రూప్)

- పాట్ రేస్ : (వుమెన్స్)
బంగారు పతకం : గులాబీ దేవి, బిసిసిఎల్
వెండి పతకం : లలితా బాయి, ఎస్ఈసికఎల్
కాంస్య పతకం : శ్రీమటి ఒరమ్, ఎంసిఎల్

- 4. 400 మిటర్స్(మెన్స్) రిలే
బంగారు పతకం : .ఆవిజిత్ గోపే, ఈసిఎల్ (గ్రూప్)
వెండి పతకం : రవి కుమార్ గంజు, ఎంసిఎల్(గ్రూప్)
కాంస్య పతకం : సునిల్ మంజీహి, సిసిఎల్ (గ్రూప్) గెలుచుకున్నారు.










## కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల ముగింపు వేడుకలు

- హాజరైన డైరెక్టర్ (ఆపరేషన్స్)

**ఎల్.వి.సూర్యనారాయణ**

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రెండు రోజుల నుండి నిర్వహించే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా అండ్ పురుషుల) పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ విచ్చేశారు. ముందుగా వందేమాతరం గేయం ఆలపించి ఈ ముగింపు వేడుకల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా డైరెక్టర్(ఆపరేషన్స్)ఎల్.వి.సూర్యనారాయణ రావు మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత రెండు రోజులుగా నిర్వహించిన పోటీలలో 9 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 284 మంది అథ్లెట్లు (పురుషులు, మహిళలు) పాల్గొన్న ఈ అథ్లెటిక్ పోటీలలో అథ్లెటర్లు అందరయూ అచంచలమైన సంకల్పం మరియు నిజమైన క్రీడాస్ఫూర్తితో అద్భుతమైన ప్రదర్శనలు ప్రదర్శించారు అని తెలిపారు. ఈ అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలలో జరిగిన మొత్తం 38 విభాగాలలో మొత్తం 21 బంగారు పతకాలు (పురుషులు), 17 బంగారు పతకాలు (మహిళలు) గెలిచారని, 38 రజత పతకాలు, 38 కాంస్య పతకాలు గెలిచారని వీటిలో, సింగరేణి సంస్థ జట్టు సగర్వంగా 5 బంగారు, 10 రజత , 3 కాంస్య పతకాలను అందించాయి, ఇది మా పట్టుదలకు, శ్రేష్ఠతకు నిదర్శనం అని తెలుపుతూ మరికసారి పతకాలు గెలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతి చెందిన డిఎల్ఆర్ కార్మికుల కుటుంబానికి ఆర్థిక చేయూత

రుద్రంపూర్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లో ఆర్ సి హెచ్ పి లోని సింగరేణి కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు ఎప్పుడు ముందు ఉంటారని చెప్పడంలో ఏలాంటి సందేహం లేదని మానవత్వానికి నిలువుటద్దం మా ఉద్యోగులని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ సి హెచ్ పి, హెచ్ ఓ డి కరిముల్లా అన్నారు ఆర్ సి హెచ్ పి లో యాడ్ క్లీనింగ్ డిఎల్ఆర్ కార్మికుడిగా విధులు నిర్వహించిన సీతంపేట బంజరకు చెందిన బానోత్ వీరు ఇటీవల మృతి చెందాడు వారి కుటుంబానికి తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉండాలని భావించి ఆర్ సి హెచ్ పి లో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు తమ వంతుగా నగదును వారి కుటుంబానికి అందించాలని ఉద్దేశంతో 30 వేల రూపాయల నగదును స్వచ్ఛందంగా పోగుచేసి వారి కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ ఈగ క్రాంతి, అంతోటి నాగేశ్వరరావు, సోలా నాగేశ్వరరావు, శంకర్ బాబు కాంటాక్ట్ కార్మికులు మోతిలాల్, రమేష్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## నేషనల్ అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ ని ఘనంగా సన్మానించిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో జరుగుతున్న నేషనల్ లెవెల్ కోల్ ఇండియా గేమ్స్ మీట్ కి అబ్సర్వర్ గా విచ్చేసిన నేషనల్ అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ సాగంగపాణిని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. జిల్లాలో 400 మీటర్స్ సింతేటిక్ ట్రాక్ కొరకు కృషి చేస్తానని సారంగపాణి తెలిపారు కోచ్ నాగేంద్ర,కొండల్,నాగరాజు,చలం,బాబర్ తదితరులు పాల్గొన్నారు.



## మండల జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక

జూలూరుపాడు, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల జర్నలిస్టుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల మండల నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది అధ్యక్షులుగా వురిమెళ్ళ. పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులుగా మోదుగు ప్రభాకర్,ప్రధాన కార్యదర్శిగా బండ్ల వెంకటేశ్వర్లు. సహాయ కార్యదర్శిగా ఎస్.కె సిద్దిక్,కోశాధికారిగా. సవడం వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారులుగా పెండ్యాల విజయభాస్కర్ బాపట్ల మురళి గుండా సత్యనారాయణ. ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన.అధ్యక్షులు పూర్ణచంద్రరావు. మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇల్లు.ఇళ్ల స్థలాలు. హెల్త్ కార్డు పలు సమస్యలు లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బుడెన్. తంబర్ల పుల్లారావు. మోదుగు ఆదాం. భూక్య రత్నకుమార్. సంగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కులగణన చారిత్రాత్మకం..

**- ఎమ్మెల్యే రాందాస్ నాయక్..**

జూలూరుపాడు, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కుల గణన చారిత్రాత్మకమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కులగణ న చేపట్టిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని కులాలు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో సమాన హక్కు కల్పించేందుకు సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో చేపట్టిన కుల గణన దేశానికి ఆదర్శం అని అన్నారు. ఇది జీర్ణించుకోలేని బిజెపి, బీఆర్ఎస్ నీచ రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కులగణ న సర్వే లో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కుల గణన పారదర్శకంగా జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి, రైతు భరోసా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, లేళ్ళ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన సారంగపాణి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

భారత అథ్లెటిక్స్ సంఘం ఈసీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.సారంగపాణి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా కె.సారంగపాణి మాట్లాడుతూ... భద్రాద్రి జిల్లా నుండి చాలా మంది క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించడం జరుగుతున్నది. భద్రాద్రి జిల్లా నందు సింథటిక్ ట్రాక్ తో కూడిన డిస్ట్రిక్ట్ గ్రౌండ్ ఏర్పాటుకై ఎమ్మెల్యేతో చర్చించడం జరిగినది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జిల్లాలో వున్నా క్రీడాకారులకు ఎల్లప్పుడు తోడుగా వుంటూ తమ సహాయ సహకారాలు అందిస్తాము అని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ డి.మల్లికార్జున్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ బాబ్జి, సెక్రటరీ అమిత్ కుమార్, అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు నరేష్, కోచ్‌లు నాగరాజు, వేణు, హనుమంతు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

**- బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

మేధావులకు, ఉద్యోగులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం అయిందని లక్ష్మీదవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఘాటుగా విమర్శలు చేసినారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు మోసగించాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ప్రశాంతి నగర్, హేమచంద్రపురం, లక్ష్మీదేవిపల్లి తదితర ఏరియాలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ... పేద విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు విద్యా భరోసా కార్డు ఇవ్వలేదని, టి ఆర్ ఎస్ ప్రభుత్వం 317 జీవో ఉద్యోగులను ఇబ్బంది పెట్టిందన్నారు. బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలిచాక 317 జీవోపై పోరాటం చేసి జీవో కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతరామచంద్ర స్వామి, ముత్యాలమ్మ, బొడ్రాయిల వార్షికోత్సవము

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



మండలంలోని తెలగ రామవరం గ్రామంలో ఆదివారం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్, శ్రీ ముత్యాలమ్మ, బొడ్రాయి ల తృతీయ వార్షికోత్స వము ఘనంగా జరిగింది. మూడు రోజులు జరిగే వార్షికోత్స వములో భాగంగా మొదటి రోజు మేళా తాళాల తో డప్పు వాయిద్యాలతో వేద మంత్రాలతో బొడ్రాయి, ముత్యాలమ్మ అమ్మవార్ల కు పంచాభిషేకం, హోమం, ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం లో కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ ప్రక్రియ ప్రారంభం

**- అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం అందజేత**

**- త్వరలో ఎన్నిక కానున్న నూతన కార్యవర్గం**

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలో గత నాలుగు సంవత్స రాలుగా నిర్మాణం కొనసాగి, ఇటీవల ప్రారంభమైన పాల్వంచ ప్రెస్ క్లబ్ నూతన భవనంలో సభ్యత్వాల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు నేతృత్వంలో కమిటీ కార్యవర్గ సభ్యులు చంద్ర నరసింహారావు, ఏ. ఆబురాం, తోట రామకృష్ణ, ఎం. జగదీష్, ఎం.డి. రజాక్‌ల చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్టులు తమ పాత సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోగా, పలువురు జర్నలిస్టులు కొత్తగా సభ్యత్వాన్ని పొందారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరూ ప్రెస్ క్లబ్ నియమనిబంధనలు పాటిస్తూ, పాత్రికేయ వృత్తిపై మరింత గౌరవం పెంపొందించే విధంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎం.డి. జైనుల్లా బుద్దిన్, వీరభద్రం, లెనిన్, ఉప్పల్, వెంగళరావు, దారా శ్రీనివాసరావు, సయ్యద్ నజీర్, సయ్యద్ అక్బర్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మా భూమిలో దౌర్జన్యం చేయడం సరికాదు...

**- కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డారు**

**- బోరు వేయిస్తుండగా అడ్డుకున్న గిరిజనేతరులు**

**- ఎందుకని అడిగినందుకు దాడి**

**- పోలీసులను ఆశ్రయించిన బాధితులు**



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

మేము కొనుగోలు చేసిన భూమిని రెండేళ్ల నుంచి సాగు చేసుకుంటుంటే ఆ భూమిలో బోరును వేయిస్తుండగా గిరిజనేతరులు వచ్చి అడ్డుకొని దాడికి పాల్పడిన సంఘటనపై బాధితుడు లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వీరు నాయక్ అనే వ్యక్తి వద్ద నుంచి రెండేళ్ల క్రితం తాము భూమిని కొనుగోలు చేశామని, అయితే భూమిని కొన్నప్పుడు రాని గొడవలు ఇప్పుడు రావడం సరికాదు, వారి భూమికి సంబంధించిన సరైన పత్రాలు కూడా లేవని, ఈ భూమి తమదే అని గొడవకు దిగడం సరికాదని పలువురు చెప్తున్నారు. మొత్తం నలుగురు వచ్చి మా మీద ఎటాక్ చేశారు. ఏ లిస్టులో కూడా వారి పేర్లు లేవు. ఇందుక సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం దుధ్యా తండా పంచాయతీ మునియా తండా గ్రామానికి చెందిన బట్టు హరి పోలీసులకు అందించిన ఫిర్యాదులో ఈ విధంగా పేర్కొన్నాడు... తన మేనమామ అయిన భట్టు శ్రీనివాస్ మెరిన్ ఇంజనీర్గా పనిచేస్తూ పాల్వంచలోని కరకవాగులో నివాసం ఉంటున్నాడు. షిప్ లో పని చేస్తాడు. ప్రస్తుతం విదేశాల్లో లో ఉన్నాడు. తన మేనమామ అందుబాటులో లేకపోవడంతో ఆ వ్యవసాయ భూమిని మండలం లోని గట్టుమల్ల గ్రామంలో సర్వే నెంబర్ 120 లో 9 ఎకరాలు, 119/ఆ /1 సర్వే నెంబర్‌లో 1 ఎకరం భూమి ఉన్నది. అట్టి భూమిని రేగళ్ల పెద్దతండాకు చెందిన గుగులోత్ భానుకు కౌలుకు ఇచ్చారు. గత రెండు సంవత్స రాలనుండి పత్తి పంట వేస్తున్నారు, అట్టి వ్యవసాయ భూమి సాగు నిమిత్తం మా మేనమామ సూచనల మేరకు నేను దగ్గరుండి శనివారం మద్యాహ్నం ఆ వ్యవసాయ భూమిలో బోరు వేయిస్తున్నాను. సుమారు 130 అడుగులు వరకు వేసిన తరువాత 7997489540 గల ఫోన్ నెంబరు నుండి నాకు ఫోన్ వచ్చిందని, అతను నేను గట్టుమళ్ళ కు చెందిన చెరుకుమళ్ళ కృష్ణ వాళ్ళ అబ్బాయిని అని చెపూతూ మీరు వేసే బోరు వెంటనే ఆపివేయండి అని ఫోన్లో నన్ను బయబ్రాంతులకు గురిచేసినాడు. అంతేకాకుండా మా బోర్ వేసే వారికిఫోన్ చేసి వారినికూడా బయపెట్టినాడు, వారు బోరును మధ్యలోనే ఆపి వెళ్ళిపోయినారు. నేను వెంటనే కరకవాగులో వున్న మా చిన్నమామయ్య అయిన బట్టు నరేష్‌కి ఫోన్ ద్వారా సమాచారం అందివ్వగా వెంటనే మా చిన్న మామయ్య, అతని స్నేహుతుడు అయిన నాగేంధ్రబాబు ఆ వ్యవసాయ భూమి వద్దకు వచ్చినారు. అనంతరం సుమారు సాయంత్రం 4 గంటల సమయంలో గట్టుమళ్ళ గ్రామానికి చెందిన చెరుకుమళ్ళ కృష్ణ, అతని భార్య సుజాత, వారి కుమారుడు, వారి తరపున వచ్చిన ఒక వ్యక్తి వచ్చి మా పోలములోనికి అక్రమముగా ప్రవేశించి నన్ను లంబాడి లంజాకొడకా నీకు ఎన్ని సార్లు చెప్పాలిరా అని కులం పేరుతో అసబ్యకరంగా ధూశించి నన్ను చేతులతో కొట్టినారు. ఆపడానికి వచ్చిన మా చిన్న మామయ్య అయిన బట్టు నరేష్‌ను కూడా నోటికి వచ్చి బూతులు తిట్టి నెట్టివేసినారు. ఇంకోకసారి ఈ స్థలంలోకి వస్తే చంపి మిమ్ములను ఇక్కడే పాతరేస్తాము అని బెదిరించినారు. అనంతరం మేము వేయించిన బోరులో రాళ్ళు వేసి కేసింగ్ పైపులను ద్వంసం చేసి సుమారు 1,00,000 ఆస్థినష్టం కలిగించినారు. ఇట్టి విషయమై విదేశాల్లో వున్న మా మేనమామ అయిన భట్టు శ్రీనివాస్‌కి ఫోన్ ద్వారా సమాచారం అందించినాము, వారు ఆదేశాలమేరకు మేము ఈ రోజున వచ్చి కేసు పెడుతున్నాము.మా మేనమామ స్థలంలో వచ్చి ఆస్థినష్టం కలిగించి నన్ను కులం పేరుతో దూశించి మమ్ములను భయబ్రాంతులకు గురిచేసిన చెరుకుమళ్ళ కృష్ణ అతని భార్య సుజాత, అతని కుమారుడు, వారి తరపున వచ్చిన ఒక వ్యక్తి వీరి నలుగురిపై పూర్తి విచారణగావించి నాకు న్యాయం చేయగలరని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పరకాల రహదారుల సొగసు చూడతరమా !

### అధ్వాన్నంగా డ్రైనేజీలు అంతర్గత రోడ్లు

(ప్రభాతవార్త పరకాల)

పరకాల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాల రోడ్లు, డ్రైనేజీల సొగసు చూడతరమా పురజనులు అంటున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారం చేపట్టిన ప్రభుత్వం సుమారు 13 నెలలు గడిచిన కనీస సౌకర్యాల కల్పనకు ఇప్పటి దాకా నిధులు కేటాయించి చేపట్టిన అభివృద్ధి లేదు. ఎన్నికల్లో గెలిచిన పరకాల ఎమ్మెల్యే పదవి స్వీకరించిన ఓం ప్రథమంలో దామెర చెరువు మత్తడి నాలా, మమతా నగర్, మాదారం, కోర్టు ఏరియా పరిధిలోని మల్లారెడ్డిపల్లె కాలనీలలో విస్తృతంగా పర్యటించడం గమనార్హం. ఆ సందర్భంగా ప్రధాన సమస్య రహదారి సదుపాయం, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యానికి దర్పణంగా ఉండే అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేయక పోవడం గమనార్హం. మమతా నగర్ ప్రాంతంలో లోతట్టు ఏరియాలో రహదారిలో తుంగ, పిచ్చిమొక్కలు పెరిగిపోయి రోడ్డు మూసుకు పోయింది. ఆ ప్రాంతంలోని నివాసస్థులు తమ స్వంత ఇండ్లను ఖాళీ చేసి ఇతరుల ఇండ్లలో అద్దెకు ఉంటున్నారు. అయినా అధికారులకు పాలకులకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదని జనం విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన బీజేపీ మాజీ నర్సంపేట ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ తనదైన మార్క్ చూపిస్తానని ప్రకటించడం ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.



## కూలి పని చేయలేని స్థితిలో నిరుద్యోగులు

### దుర్భర సంసార జీవితాలు గృహినికి రూ.2500 నిరుద్యోగులకు రూ.4వేలు ఏమాయే?

(పరకాల ప్రభాత వార్త )

వయోపరిమితి దాటిన నిరుద్యోగులు కూలి పని చేయలేని స్థితిలో ఉన్నారు. వారికి ఇస్తామని హామీ ఇచ్చిన పాలకులు ఆ పథకాన్ని అమలు పరచడం లేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద గృహిణికి రూ. 2500 లు ఇస్తామని చెప్పి ఏడాది గడిచిన ఇవ్వడం లేదు. నిరుద్యోగులు దెబ్బల జీవనంతో సంసారాన్ని కొనసాగిస్తున్నారు. కెసిఆర్ పాలన కంటే ముందు నుంచి ఉద్యోగాలు నోటిఫికేషన్ లు వెలువడక పోవడంతో అప్పటికి నిరుద్యోగులు ఉద్యోగ అర్హత ను కోల్పోయారు. ప్రస్తుతం వారిది దయనీయ పరిస్థితి. చేతగానితనంతో మంచాన పడిపోయారు. అలాంటి వారి కుటుంబాల గృహిణులకు రూ. 2500 లు అందించాలని జనం కోరుతున్నారు.

నిరుద్యోగ బందు ప్రకటించాలి పరిశ్రమల ఏర్పాట్లు వయసు మలిన నిరుద్యోగుల దుస్థితిని గుర్తించడం లేదని పలువురు అంటున్నారు. దళిత బంధు పథకంలా నిరుద్యోగ బంద్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు. అలా ఆర్థిక సాయం అందించినట్లయితే చేయూత అందించినట్లు అవుతుందని అంటున్నారు. నిరుద్యోగుల్లో కులా, మతం అనే తేడా ఉండదని నిరుద్యోగి అన్నదే ఇక్కడ ప్రదానాంశంగా పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉద్యప్ప పింఛన్లను కూడా తొందరగా ప్రకటించాలని కోరుతున్నారు.

## నేడు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) అన్ని జిల్లాల కలెక్టరేట్ ల ఎదురుగా నిరసన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులందరూ హాజరుకావాలని టీ డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి వి రాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని , హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్లు వెంటనే జారీ చేయాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను హరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని అలాగే మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట తమ కార్యాలయాల నుంచి ఇంతవరకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## నిరుపేద ఆడబిడ్డపెళ్లికి జంగిటి ఆర్థికసాయం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

అమ్మ నాన్న లేని నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి పెద్దన్నగా సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జంగిటి విద్యనాథ్ అండగా నిలిచారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో అల్వాల మధు కరుణ కొన్ని సంవత్సరాల



క్రితం మృతిచెందగా తల్లిదండ్రులు లేని అల్వాల ఇందు వివాహానికి సహాయం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్‌ను కోరగా వెంటనే స్పందించి తనవంతు సహాయంగా పదివేల రూపాయలు ఆడబిడ్డ వివాహానికి కానుకగా అందించారు. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్ కు పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాలఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మచారి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసారాజశేఖర్, అల్వాల నర్సింగరావు, దాచేపల్లి రాజయ్య, గుర్రపు బాలరాజు, కూరాకుల రవి, కురాకుల సుభాష్, దేవరకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 3ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

రఘునాథపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డైరెక్టర్లు మల్లారెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ గోపిచంద్ లు తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరంను గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200మందికిపైగా బిపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్లు వేణుగోపాల్, కడారి శ్రీను. శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.






## వైభవంగా భద్రావతి భావన ఋషి కళ్యాణం

### -మహాన్నదానం నిర్వహించిన ఆలయ కమిటీ

మధిర ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి కళ్యాణాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పద్మశాలీల ఆరాధ్య దైవమైన స్వామి వాళ్ళ కళ్యాణాన్ని తిలకించడానికి వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఎలమద్ది రాము, బిట్రా ఉద్దండయ్య, పొడుగు వెంకటేశ్వర్లు, జిల్లా నరసింహారావు, విశ్రి జల్లా రామకృష్ణ, మిడిదిడ్డి వెంకటనారాయణ మరియు మడిపల్లి గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 8 కిలోల గంజాయి స్వాధీనం

మధిర ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

భువనేశ్వర్ నుండి ముంబైకి వెళుతున్న కోణార్క్ ఎక్ప్రెస్ లో విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన మధిర ఎక్సైజ్ పోలీసులు ఎనిమిది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి తెలిపిన వివరాల మేరకు ఆదివారం మధిర ,ఎక్సైజ్ సిఐ జె. రామ్మూర్తి ఆధ్వర్యంలో భువనేశ్వర్ నుండి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్ప్రెస్ నందు తనిఖీలు చేపట్టగా అందులో అనుమానాస్పదంగా ఉన్న రెండు బ్యాగులు గుర్తించినట్లు తెలిపారు. ఆ బ్యాగులను తెరిచి చూడగా అందులో సుమారు 8కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాగతం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ జనార్దన్ రెడ్డి , సిబ్బంది .రజాలి , రియాజ్ , ముస్తఫా మరియు నాగరాజు పాల్గొన్నారు.



## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు:

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి.

వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (24/02/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# విద్యార్థుల మేధాశక్తిని పరిశీలించడానికే ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష

**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తిని, నైపుణ్యాలను వెలికి తీసి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల నిర్వహణ ప్రతిభావంతులను గుర్తించడానికి కృషి చేస్తున్నామని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని ఏజిహెచ్ఎస్ బాలికలఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించారు. పరీక్షలు రాయడానికి వచ్చే బాలికలకు సూచనలు ఇస్తూ ఎటువంటి భయాందోళనలు మనసులో పెట్టుకోకుండా మీలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రతిభను వెలికి తీసి నిర్భయంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి తర్వాత మీరు రాసే కాంపిటేటివ్ పరీక్షలు, జేఈఈ, నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలు రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని



అన్నారు. ఈ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థినిలకు ఉపాధ్యాయులు కానీ ఇంజ్యులేటర్స్ గాని ఎవరు సహాయ సహకారాలు అందించవద్దని, పిల్లలు వారి ప్రతిభ ద్వారానే సొంతంగా పరీక్షలు రాసేలా చూడాలని, గ్రూప్స్ పరీక్షలు ఏ విధంగా పగడ్బందీగా నిర్వహిస్తారో ఆ విధంగా చాలా జాగ్రత్తగా నిర్వహించేటట్లు చూడాలని పరీక్షా కేంద్రం స్కాడ్ మరియు స్పెషలాఫీసర్ ఏటిడిఓ చంద్రమోహన్‌కు ఆదేశించారు. అనంతరం పరీక్ష హాల్లో విద్యార్థినిలకు కల్పించిన వసతి సౌకర్యాల గురించి హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగు సమయంలో గురుకులం ఆర్సిఓ నాగార్జున రావు సందర్శించి ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి వెళ్లకూడదని, పరీక్ష హాలులో సెల్ ఫోన్లు గాని మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవి ఉండకూడదని, ఇంజ్యులేటర్లు ఎవరు పిల్లలకు సందేహాలు వస్తే వివరణ ఇవ్వకూడదని అన్నారు. వేరే పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధించిన ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి రాకుండా సంబంధిత స్కాడ్ చూడాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థినిలు పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుభద్ర మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి పార్థసారథి రూ. 58 వేల 116 లు విరాళం

సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవము సమయం దగ్గర పడుతున్న కొలది ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడానికి దాతలు ముందుకు వస్తున్నారు. దీనిలో భాగంగా వెల్లంకి పార్థసారథి, తారవాణి, కల్కి రిషిత్ బాబు ఎస్మితలు కుటుంబ సభ్యులు దేవాలయానికి వచ్చి ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు రూ 58,116 రూపాయలు అందజేయడం జరిగింది. అలాగే తూముల నాగాచారి చంద్రకళ అక్షయల కుటుంబ సభ్యులు రూ11,116 రూపాయలు, అదేవిధంగా జేవిఆర్ సి హెచ్ పి ఇన్చార్జి సోమశేఖర రావు విజయ్ కుమారి షణ్ముఖ ప్రీతి పాలి శ్రీనివాస రాఘవ, నాగ శృతి, ఇస్రుతులు, రూ5,116 రూపాయలు, వీరితోపాటు విజయవాడ వాస్తవ్యులు కార్ల గోల్డ్ డైమండ్స్ వారు రూ11,116 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేయడం జరిగింది. విజయవాడ వాస్తవ్యులు వేగా జ్యువెలర్స్ వారు ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహాయం చేస్తామని ఆలయ కమిటీకి హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చిన పైదాతలకు వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని ఆలయ కమిటీ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ట చైర్మన్ వందనపు సత్యనారాయణ వ్యవస్థాపకులు రాగల చంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు దాతలకు శ్రీవారి శాస వస్త్రాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.



# కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా భూక్య సుగుణ నియామకం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బూర్గంపహాడ్ మండల మహిళ అధ్యక్షురాలుగా భూక్య సుగుణని నియమించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ అధ్యక్షురాలు అలక లంబ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా శనివారం హైదరాబాదులోని గాంధీ భవన్లో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనమీద నమ్మకంతో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియమించటం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు కి జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న కి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మండలంలో మహిళలు ప్రభుత్వ కార్యక్రమా లలో అత్యధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేస్తానని అన్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తానని ఆమె అన్నారు. ఈ పదవి ఒక బాధ్యతగా తీసుకుంటానని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మండలంలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. మండలంలోని నాయకులను కార్యకర్తలను కలుపుకొని సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



# రెండవసారి అధికారం చేపట్టిన టీఎన్‌టీయూసీ నాయకులకు సన్మానం

సారపాక, ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన ఐటీసీ ఎన్నికల్లో వరుసగా రెండోసారి గెలిచిన టీఎన్‌టీయూసీ మిత్రపక్షాల నాయకులైన టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్,జనరల్ సెక్రటరీ గాదె రామకోటి రెడ్డి, చైర్మన్ గెల్లా నాగభూషయ్య, సెక్రటరీ జనరల్ జీవన్‌రెడ్డిలను ఐటీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ .. తనపై నమ్మకం ఉంచి మరోమారు గెలిపించిన కార్మికులకు, నా గెలుపు లో సహాయ సహకారాలు అందించిన విశ్రాంత ఉద్యోగుల కు, అభిమానులకు, ప్రతీఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతీ కార్మికునికి ఖచ్చితంగా న్యాయం చేస్తానని అన్నారు.సారపాక సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఐటీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# ఎన్టీఆర్ కాలనీ ఇళ్ల నిర్మాణాలపై విచారణ జరపండి...

**సింగరేణి సిఎండీకి ఫిర్యాదు చేసిన పోరాట నాయకులు...**

సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాత వార్త

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తి చేయుట సమయంలో ఉపయోగిస్తున్న బాంబు బ్లాస్టింగ్లు ప్రభావం వల్ల ఎన్టీఆర్ కాలనీ ఇల్లు దెబ్బతింటున్నాయని బాధితులు గతంలో పోరాటాలు చేసి ఇల్లు నిర్మాణాలకు యాజమాన్యం నుంచి నిధులు మంజూరు చేపించుకున్నప్పటికీ కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నాసిరకం మెటీరియల్ తో నిర్మాణాలు చేపడుతున్నారని ఉన్నతస్థాయి విచారణ జరిపించి న్యాయం చేయాలని పోరాట సంఘం నాయకులు సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఫిర్యాదు చేశారు. సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో చిన్నపిల్లలు వృద్ధులతో కాలనీలలో నివసిస్తున్న ఇల్లు బాంబు బ్లాస్టింగ్ల సమయంలో దెబ్బతిని మనుషుల మీద కూడా స్లాబ్ ల పెచ్చులు పడుతున్నాయని ఇట్టి ఇల్లు రిపేర్లకు సింగరేణి యాజమాన్యం ఒక్కొక్క ఇల్లు నిర్మాణానికి రెండున్నర నుంచి మూడు లక్షల రూపాయలు హెచ్చించి మరమ్మతులు చేపడుతుంది. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపించటం మూలంగా కాంట్రాక్టర్ అంతా తానై నాశరకం సిమెంటు ఇసుక మెటీరియల్ తో నిర్మాణాలు చేపట్టి తు తూ మంత్రంగా పనులు చేసి సొమ్ము చేసుకుంటున్నానని బాధితులు మరియు పోరాట నాయకులు సింగరేణి సిఎండి ఫిర్యాదు చేశారు. తాము ఈ బాంబు బ్లాస్టింగ్ వల్ల ఎంతో కాలం నుండి ఇబ్బంది పడుతున్నామని చాలాసార్లు పోరాటాలు చేసి నిధులు మంజూరు చేయించుకొని మరమ్మతులను మంచిగా చేయించుకుందామ మనీ ఆలోచనలో ఉండగా దీనికి విరుద్ధంగా కాంట్రాక్టర్లు ఇల్లు మరమ్మతు పనులు చేపడుతున్నారని నాసిరకం పనులతో చేస్తున్న ఈ ఇళ్ల నిర్మాణాల తీరుపై సింగరేణి సిఎండి బలరాం నాయక్ దృష్టి కేంద్రీక రించి పనుల్లో జరుగుతున్న అవినీతి ఆక్రమాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి కాలనీ ఇల్లు స్లాబులు దెబ్బ తిన్న వాటిపై కక్కుగోట్టి బేబీ చిప్స్ వేసి పైన నాశరకం రేకులు వేస్తున్నారని ఈ నిర్మాణాలు ఎంతవరకు ఉంటాయని బాధితుల్లో ఆందోళన నెలకొంది. సింగరేణి సీఎండీ ఎన్టీఆర్ కాలనీ బాధితులు బాధలను అర్థం చేసుకొని ఉన్నత స్థాయి అధికారుల బృందంతో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని పోరాట నాయకులు ఎన్టీఆర్ కాలనీ బాధితులు, కోరుతున్నారు.





# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :


ఫిబ్రవరి 25 సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



# రామయ్య సేవలో డిప్యూటీ ఛీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ఫ్లోసిస్ అధికారిణి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం డిప్యూటీ ఛీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ ఫ్లోసిస్ అధికారిణి కే.మీనా దర్శించుకున్నారు. పాల్వంచలోని బీటీపీఎస్‌ను తనిఖీ చేయడానికి వచ్చిన ఈమె భద్రాచలం క్షేత్రాన్ని సందర్శించారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈమెకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానంఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమొంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు.వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# అక్రమ ఇసుక రవాణాపై కేసులు నమోదు చేయాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆకస్మిక తనిఖీ"




**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**
జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన చెక్పోస్టుల్లో ఇసుక అక్రమ రవాణా పై నిరంతరం నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు, జిల్లా పర్యటన భాగంగా లింగాల క్రాస్ రోడ్ వద్ద చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్ట్ రిజిస్టర్లు పరిశీలించారు, చెక్కు పోస్టుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై పోలీసు అధికారులు సిబ్బందికి వివరించారు, పూర్తిస్థాయిలో రాత్రింబవళ్లు రాకపోకల్లో వాహనాల నిలిపివేసి తనిఖీలు చేయాలన్నారు, నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమణా ప్రమాణాలు నిర్వహించాలని అక్కడికక్కడే ఆదేశించారు నదీ పరివాహక వాగులు ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి గట్టి చర్యలు చేపట్టాలన్నారు, అక్రమంగా రవాణా చేసిన వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించి కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను జప్తు చేయాలన్నారు, అధికారుల సమన్వయంతో జీరా బిల్లులు డబల్ ట్రిప్పులు అదనపులోడు నకిలీ బిల్లులు తప్పుడు వాహనంలో రవాణా తప్పుడు గమ్యం స్థానం అలాంటి వాటిని పుల్లంగించిన ఎడల ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని హెచ్చరించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్పోస్టులలో అప్రమత్తంగా ఉండాలని కోరారు,

# బి. ఆర్క్ ఫలితాల్లో హార్వెస్ట్‌కు అగ్రశ్రేణి ఫలితాలు



**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 23, ప్రభాత వార్త:**
దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్కిటెక్చర్ విద్యనభ్యసించుటకు ఎన్ టీ ఏ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెయిన్స్ బి.ఆర పరి క్షా ఫలితాల్లో తమ విద్యాలనీ, విద్యార్థులు మొద టి విడతలో ఉత్తమశ్రేణి హ్యాంటైల్స్ సాధించినట్లు ఖి హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాం డెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపాల్ ఆర్. పార్వ తిరెడ్డి తెలిపారు. సాయినేహ 99.29, 2050 99.26, 99.22, 0899.096 ఫలితాలు సాగించడం అభినం దనీయం అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం



**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 23 ప్రభాత వార్త:**
శ్రీ స్థంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఖమ్మం వారిచే ఆదివారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో శత సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం అంగరంగ వైభవంగా సుమారు గా నాలుగువేల మంది పైచిలుకు భక్తులుతో అత్యంత భక్తిశ్రద్ధలతో సుమారు మూడున్నర లక్షల పైగా హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఆర్జెసి కృష్ణ వీరితో పాటు ప్రముఖులు పాల్గొన్నారు . మొట్ట మొదటి సారిగా ప్రపంచంలో రికార్డు స్థాయిలో నిర్వహించి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డుల స్థానని వేములపల్లి వెంకటేశ్వరరావు , గన్నవరపు నాగేశ్వరావు లు సంపాదించుకున్నారు . వీరికి వండర్ బుక్ ఆఫ్ ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్ , జీసస్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్ వివిఎల్ శర్మ లు రికార్డులను అందించారు . ఈ సందర్భంగా వారు హిందూ సనాత ధర్మాన్ని కాపాడే దిశలో రామభక్త హనుమాన్ చాలీసా ను ఒకే కంఠంతో పలకడం చాలా విశేషం అన్నారు . ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు స్తంభాద్రి ఆధ్యాత్మిక సమితి చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , సెక్రటరీ గన్నవరపు నాగేశ్వరరావు , డైరెక్టర్స్ లగడపాటి రామారావు , ప్రతాపని నరసింహారావు , కటకం చిన్న హనుమంతరావు , కురువెళ్ల జగన్మోహన్ రావు , అరవపల్లి నిరంజన్ , పివిడి ప్రసాద్ లను అభినందించారు . తెలంగాణ కో ఆర్డినేటర్ ఇసనపల్లి నాగేష్ , నాగ సాయి , నవీన్ , వివి రెడ్డి పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్




# కృష్ణా జలాల వివాదం సత్వరమే పరిష్కరించాలి

### సాగర్ ఆయకట్టు నీటి సరఫరాలో వార బంధీ సడలించాలి

### చెరువులు కుంటలు, నింపాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**
కృష్ణా జలాల వివాదం సత్వరమే పరిష్కరించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో బొంతు రాంబాబు మాట్లాడుతూ కృష్ణా బెసిన్ లో శ్రీశైలం, నాగార్జునసాగర్ నీటి కేటాయింపులు పై ఏర్పడిన వివాదం ఉభయ తెలుగు రాష్ట్రాలు సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని అన్నారు. అలాకాకుండా కేంద్ర జోక్యం సమస్య మరింత జటిలం అవుతుంది అని అన్నారు. ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు నీటి సరఫరా లో వార బంధీ సడలించి రెండు వారాలు నీరు సరఫరా, ఒక్క వారం నిలుపుదల పద్ధతి అనుసరించాలని బిబిసి, కల్లూరు మేజర్లు క్రింద చివరి ఆయకట్టు పంటలకు సాగునీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు, చెరువులు కుంటలు బావులు లో నీరు తగ్గి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని ఖమ్మం జిల్లాలో ఉన్న చెరువులు కుంటలు సాగర్ జలాల తో నింపాలని కోరారు , సాగు నీరు ఇబ్బందులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు కూడా నీరు వృధా కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా లో ధాన్యం బోనస్ పెండింగ్ లో ఉన్న 65 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రైతు భరోసా ప్రభుత్వం మూడు ఎకరాల వరుకు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశాం అని ప్రకటన చేసింది కానీ వందలాది మంది రైతులు జమ కాలేదు అని వ్యవసాయ అధికారులు, బ్యాంకు లో చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ, బిక్కసాని గంగాధర్, శీలం సత్యనారాయణ రెడ్డి , మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డీఎస్పీ సిహెచ్ ఆర్ వి ఫణిందర్ అవగాహన

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి సిహెచ్ ఆర్ వి పండిందర్ సూచించారు, సైబర్ నేరాలపై మహిళలపై జరిగే నేరాలపై విద్యార్థిని విద్యార్థులపై జరిగే మోసాలపై మానవ అక్రమ మీద నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రధానంగా క్రిప్ట బిట్కాయిన్ మోసాలు పిరమిడ్ ఎం ఎల్ ఎం మోసాలు జంపుడు డిపాజిట్ మోసాలు అప్రమత్తత వంటి విషయాల్లో సూచనలు చేశారు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే క్రిప్టో పెట్టుబడి ఆహ్వానాలను విశ్వసించవద్దని ఎలాంటి న్యాయమైన పెట్టుబడి ఖచ్చితంగా హామీ ఇవ్వకూడదు అన్నారు, నకిలీ ఎక్స్ఛేంజ్ లో వాలెట్లు మోసపూరిత ప్లాట్ఫా రముళ్ళు డిపాజిట్ తీసుకున్న తర్వాత మాయమవుతుంటారని పేర్కొన్నారు. టు ఫ్యాక్టర్ అంతటికేషన్ హార్డ్వేర్ వాలెట్లను ఉపయోగించడంలో పాటు అప్రమత్తంగా ఉండాలన్నారు, డిజిటల్ అరెస్ట్ పెట్టుబడి మోసాలు కొరియర్ ఉద్యోగ మోసాలు 19 30 ఎన్సీ ఈఆర్టీ పోర్టల్ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడితే 1930 నంబర్ ఒక కాల్ చేయాలని డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ సైబర్ క్రైమ్ గౌట్ ఇన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్ షీ టీం కానిస్టేబుల్ ఈ కిరణ్ కుమార్ సి సిఎస్ కానిస్టేబుల్ డి నరసింహారావు మామిళ్లగూడెం ప్రభుత్వనంత పాఠశాల ప్రిన్సిపాల్ వాయిస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాటన్ ఇండస్ట్రీపై అసత్య ఆరోపణలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**

అశ్వాపురం మండలం, నెల్లిపాక పంచాయతీలో ఉన్న శ్రీరామ కాటన్ ఇండస్ట్రీస్ గురించి కొందరు వ్యక్తులు అవగాహన లేని కారణంగా చేస్తున్న ఆసత్య ఆరోపణలను మేనేజ్మెంట్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసిన ప్రత్తిని జిన్నింగ్ చేసి ఇవ్వడానికి కాటన్ ఇండస్ట్రీకి అప్పగిస్తారని, సీసీఐ నియమనిబంధనల ప్రకారం మాకు ఇచ్చిన ప్రత్తిని జిన్నింగ్ తయారచేసి బెల్లుగా మార్చి సీసీఐ వారికి అప్పగించడం మాత్రమే మా బాధ్యత అని యాజమాన్యం వారు తెలిపారు. రైతుల వద్ద నుండి ప్రత్తి కొనుగోలు చేయడం,రైతులకు డబ్బులు చెల్లించడం,టి ఆర్ లు జారీ చేయడం, కాటన్ ఇండస్ట్రీకి సంబంధం లేని విషయం అని ఈ వాస్తవం తెలియని కొందరు అవగాహన లేని వ్యక్తులు కావడంతో కాటన్ ఇండస్ట్రీ పైన అసత్య ఆరోపణలు చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ ప్రాంతంలో కాటన్ మిల్లు ఉండటం వలన గత మూడు సంవత్సరాలుగా ప్రత్తి పండించే రైతులకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుంది అనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని, కాటన్ మిల్లు పై ఎలాంటి విచారణకైనా యాజమాన్యం సిద్ధంగా ఉంది అని ఇకమీదట శ్రీరామ కాటన్ ఇండస్ట్రీ పైన అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తులపైన మేనేజ్మెంట్ వారు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఒక ప్రకటనలో తెలిపారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ ( ఆపరేషన్స్) ఎల్వి సూర్యనారాయణ

**మణుగూరు , పినపాక వార్త,ఫిబ్రవరి 23 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఆదివారం సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ పర్యటించారు . ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ఏరియా పికె ఓసి 4 ను సందర్శించి బొగ్గు ఉత్పత్తి ఓబి వెలికితీత పక్రియను పరిశీలించారు. అనంతరం ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 202425 వార్షిక బొగ్గు ఉత్పత్తి కి లక్ష్యం 72 మిలియన్ టన్నులు ఉత్పత్తికి కృషిచేయాలన్నారు.మణుగూరు ఏరియాలో వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా అధికారులు బి శ్యామ్ సుందర్, ఆర్ శ్రీనివాస్, వీరబద్ధర్ రావు,శ్రీనివాస చారి,రాంబాబు,నరసింహారావు,రమణా రెడ్డి,కళ్యాణ్ రామ్,వెంకట రామారావు,వెంకటేశ్వర్లు ,నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖంగా ఉన్నారు

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

**మణుగూరు,ప్రభాత వార్త ,ఫిబ్రవరి 23 :**

ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు భరోసాగా జీవిస్తున్నారని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు.ఆయన ఆదివారం మణుగూరులో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడారు. పబ్లిసిటీ కోసం మాజీ ఎమ్మెల్యే రెగా కాంతారావు స్థానిక ఎమ్మెల్యే పటం పైన, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాదరణ ఉన్న మంత్రుల పేర్లు చెప్పుకొని పబ్లిసిటీ కోసం పోటీ చేస్తా వాళ్ళు అవినీతిపరులు అనడం హేయమైన చర్య అన్నారు. మాజీ ఎమ్మెల్యే తన ఉనికి కోసమే అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికే పినపాక నియోజకవర్గ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పైన, స్థానిక ఎమ్మెల్యే పైన నిందలు వేయటం మానుకోవాలన్నారు.ఈ సమావేశంలో మణుగూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ సైదులు,కూచిపూడి బాబు, మాదాడి రాజేష్, రహీమ్ పాషా,పీవి సుబ్బారెడ్డి ,చింతల కృష్ణ, పల్లం నాగేశ్వరావు,కూరపాటి సౌజన్య,జీవరత్నం తదితరులు పాల్గొన్నారు .



## మణుగూరులో పర్యటించిన మంత్రి సీతక్క

**మణుగూరు,ప్రభాత వార్త ,ఫిబ్రవరి 23 :**

మణుగూరు మండలంలో ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు పట్టణంలోని శేషగిరి నగర్ లో తన పీఏ తండ్రి బి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిచారు. ఈ కార్యక్రమంలో మణుగూరు,అశ్వాపురం, పినపాక,కరకగూడెం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

**మణుగూరు,ప్రభాత వార్త ,ఫిబ్రవరి 23 :**

మణుగూరు పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల,పట్టణ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, కో కన్వీనర్ నూకరపు రమేష్,వట్టం రాంబాబు,యూసఫ్ షరీఫ్,రాజగిరి గౌడ్,అవుల నరసింహారావు,ముద్ధంగుల కృష్ణ,అక్కి నరసింహారావు,పాకాల రమాదేవి,పిన్నమనేని మాధవి తదితరులు పాల్గొన్నారు.



## ముంగి రమేష్ సేవలు స్ఫూర్తిదాయకం

***గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:***

సిపిఐ పార్టి సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు, మద్దివంచ గ్రామశాఖ మాజి కార్యదర్శి ముంగి రమేష్ చేసిన సేవలు మరువలేనవని, ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని మండల మాజివైస్ఎంపిపి, పార్టి రాష్ట్రసమితిసభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ముంగిరమేష్ 9వ వర్ధంతి సందర్భంగా స్తూపంవద్ద ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. పార్టి నిబంధనలకు కట్టుబడి గ్రామకార్యదర్శిగా పార్టి బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిననాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అన్నారు. ఆయన ప్రజలకోసం చేసిన త్యాగాలను యవత స్ఫూర్తిగా తీసుకోవాలని, పార్టి బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పార్టి మండల సహాయకార్యదర్శి రాగం రమేష్, మేకపోతుల వెంకన్న, రాగం కృష్ణయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, రాగం పుల్లయ్య, చౌకాల భిక్షం, సర్వర్మియా, దాదేమియా, రాగం కృష్ణ, బైరి శ్రీనివాస్, సయ్యద్ గౌస్పాషా, దూపాటి ప్రవీణ్, తదితరులున్నారు.






## కరాటీలో విద్యార్థుల ప్రతిభ

**మణుగూరు,ప్రభాత వార్త ,ఫిబ్రవరి 23 :**

మణుగూరు విద్యార్థులు ఇటీవల కొత్తగూడెంలో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ కరాటి చాంపియన్ షిప్ 2025 ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. మణుగూరు జెడ్ పి హైస్కూల్, ఏం జే పీ టి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్,వెండి పథకాలను సాధించినట్లు లేడీ కరాటీ మాస్టర్ కే పద్మ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కరాటీ జనరల్ సెక్రటరీ ఇందిరాల శ్రీధర్,ప్రెసిడెంట్ వాసు, ప్రణీత్, రాధిక పాల్గొన్నారు.



## పింగలి శ్రీపాల్‌రెడ్డి గెలుపుతోనే సమస్యల పరిష్కారం

***బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:***



ఈ నెల 27న జరిగే నల్గొండ–ఖమ్మం–వరంగల్ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్టియు అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ శాఖ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ అన్నారు. మీ అమూల్యమైన ఓటును సీరియల్ నెంబర్ 16లో పింగలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. వారిని గెలిపిస్తే హామిలను నెరవేరుస్తారని, సిపిఎస్ రద్దు, 2003ఉపాద్యాయులకు ఓపిఎస్ వర్తింపు, మంచి ఫిట్‌మెంట్‌తో కూడిన పిఆర్‌సి, క్వార్టర్లీ ప్రమోషన్లు, ఏకీకృత సర్వీస్ నిబందనలు, ఉపాద్యాయ అద్యాపకులు, కాంట్రాక్ట్ టీచర్లకు నూతన హెల్త్‌కార్డులు, టైంటేబుల్ మార్పు వంటి హామిల అమలుకై కృషిచేస్తారని తెలిపారు.

## ఆల్ ఇండియా లెవల్ సిల్వర్ మెడల్ అందుకున్న అంజయ్య

***మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:***



గత రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటిలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎస్.పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ వారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకొని ఈ నెల 10నుండి 15వరకు ఝార్ఖాండ్ రాష్ట్రం రాంచిలో జరిగిన 68వ ఆల్‌ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో యాంటీ సబటేజ్ చెక్‌రూమ్ సెర్చ్ విభాగం విఐపి, వివిఐపి ఉండే నివాసంలో ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసే విధానంలో తెలంగాణ రాష్ట్రం తరుపు అందజయ్య సిల్వర్ మెడల్ సాదించారు. ఈ సమేరకు రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రత్యేకంగా అభినందించి మెడల్‌ను అందజేశారు.

# జిఎస్టికి ఎగనామం పెడుతున్న వ్యాపారులు..

## -కోట్లలో గండి కొడుతున్న వైనం..

## -రిజిస్ట్రేషన్ లేకుండానే చలామణి..

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:

పట్టణంలోని కొందరు వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీకి ఎగనామం పెడుతున్నారని ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి కోట్లలో నష్టం వాటిల్లుతున్నది. ప్రతి వ్యాపారి ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీఎస్టీ చట్టానికి అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంది. కానీ పన్నులను చెల్లించకుండా అడ్డదారుల్లో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కిరాణా దుకాణాలు, బట్టల షాపుల యజమానుల వ్యాపార లావాదేవీలపై దృష్టి సారించాల్సిన అధికారులు అడ్రస్ లేకుండా పోయారని ఆరోపణలు లేకపోలేదు. షాపుల్లో తీసుకున్న వస్తువులకు వినియోగదారులు బిల్లులు తీసుకోవాల్సి ఉండే. అయితే బిల్లులు కావాలంటే జిఎస్టి తో కలిపి ఎక్కువ చెల్లించాల్సి ఉంటుందని వ్యాపారులు వారిని భయపెడుతున్నారు. దీంతో మాకెందుకులే బిల్లులు అని ఇంట్రెస్ట్ చూపడం లేదు. దీనినే అవకాశంగా తీసుకుంటున్న వ్యాపారులు ప్రభుత్వాలకు పన్నులు చెల్లించకుండా అక్రమ పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారు. 40 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్న చిన్న కిరణా షాపులకు జీఎస్టీ మినహాపులు ఉన్నాయి. 40 లక్షలకు పైబడితే జీఎస్టీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ప్యాకింగ్ చేసిన బ్రాండెడ్ సరుకులపై పై 15 నుండి 18 శాతం వరకు జీఎస్టీ ఉంటుంది. 20 లక్షల పైగా వార్షిక టర్నోవర్ ఉన్న బట్టల దుకాణాల వ్యాపారులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఒక్క వస్త్రంపై ధర ఆధారంగా ఐదు శాతం లేదా 12 శాతం జీఎస్టీ వసూలు చేయాలి. వెయ్యి రూపాయల కంటే ఎక్కువ విలువ గల గార్మెంట్స్, బ్రాండెడ్ బట్టల పై 12 శాతం జీఎస్టీ ఉంటుంది. వీరే కాకుండా హోల్ సేల్ వ్యాపారులు కూడా పన్నులు చెల్లించాల్సి ఉంది. అయితే వారంతా జిఎస్టి నుండి తప్పించుకునేందుకు




వక్రమార్గంలో వెళ్తున్నారు. వినియోగదారులకు పేపర్ల మీద బిల్లులు ఇవ్వడం, పక్కా లెక్కలు చెప్పకుండా నగదు లావాదేవీలు జరిపించడం వ్యాపారస్తులకు రివాజుగా మారింది. వారు చేస్తున్నది పెద్ద ఎత్తున వ్యాపారమైనప్పటికీ చిన్నదిగా చూపించి పెద్ద ఎత్తున పన్నులను ఎగ్గొడుతున్నారు.

## -అధికారులు ఉన్నారో లేదో తెలియదు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలకు పెద్ద ఎత్తున గండి కొడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన జిఎస్టి అధికారులు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. పట్టణంలోని ఆమ్ బజార్లో రోజువారి నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. అయితే 1000 మందిలో పదిమందికి కూడా వ్యాపారులు బిల్లులు ఇవ్వని పరిస్థితి ఉందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రతి వినియోగదారునికి బిల్లులు ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వ్యాపారు లు కొనసాగిస్తున్న అక్రమ లావాదేవీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.








# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా ముగిసిన సేవాలాల్ జయంతి వేడుకలు

ఇల్లందు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త;

మండలంలోని ధర్మారం తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ, జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. బంజారాల ఆరాధ్య దైవం అయిన సంతు సేవాలాల్ గిరిజనులకు ఉత్తమ బోధనలను పంచారన్నారు. అందుకే ఆయన బంజారాల ఆరాధ్యదైవం అయ్యారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే సేవాలాల్ జయంతిని ప్రతి ఏటా ఫిబ్రవరి 15వ తేదీన జరుపుతున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం సేవలాల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సేవాలాల్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవిలాల్, ఖమ్మంపాటి రేణుక, రాందాస్, రమేష్ గిన్నారపు రాజేష్, హరికృష్ణ, మహేందర్ తదితరులు ఉన్నారు.



## ఇటుక బట్టీల్లో యదేచ్ఛగా కలప వాడకం

### -చూసి చూడనట్లు ఉన్న అధికారులు

బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

మండలంలోని కొన్ని ఇటుక బట్టిలు రిజర్వ్ ఫారెస్ట్ దగ్గర్లో బయ్యారం పెద్దచెరువు అలుగు సమీపాన ఆరు,ఏడు బట్టీలకు కలపను వాడుతూ ఇటుకలను తయారు చేస్తున్నారు. బట్టీలకు ఆనుకొని రిజర్వ్ ఫారెస్ట్ ఉండడంతో ఇటుక బట్టీల వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. టింబర్ డిపోల నుండి కలపను వాడుతున్నామంటూ చెబుతూనే అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమ కలపను వాడుతూ పర్యావరణానికి ముప్పు తెస్తున్నారని పలువురు ఆరోపించారు. మండలంలో ఏదైనా పచ్చని చెట్టు తొలగించాలంటే దానిపై సవాలక్ష కొర్రీలు, ఆంక్షలు పెట్టే అధికారులు పచ్చని వేప, ఇతర చెట్లను తొలగిస్తూ ఇతర పచ్చి కలపను వాడుతున్నా అటువైపు కూడా అటవీశాఖ అధికారులు కన్నెతి చూడకపోవడంపై పులువురు విమర్శిస్తున్నారు. దీంతో కొందరు ఇటుక బట్టీల యజమానులు కలప వాడకుండా కలప వాడే ఇటుక బట్టీల వారితో తలనొప్పులు అందరికి తీసుకొస్తున్నట్లు వాపోతున్నారు.

దీనిపై ఎఫ్ఆర్ఓ సువర్చలను వివరణ కోరగా ఇటుక బట్టీల్లో అక్రమంగా పచ్చి కలప, అటవీ కలప వాడినట్లు కనపడితే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బట్టీలలో కలప వాడుతున్నట్లు మా దృష్టికి రాలేదని దీనిపై కొత్తపేట డిఆర్ఓ రమేష్ చర్యలు తీసుకుంటారని తెలిపారు.



## 10 విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెస్ట్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక సాహితి జూనియర్ కాలేజ్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కే సారయ్య మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకే ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించండి

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ని గెలిపించాలని టి పి ఆర్ టి యు జిల్లా మహిళా నాయకులు సరోజ, లక్ష్మి నందు కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గెలిచిన వ్యక్తులు ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధంగా జీవో నెంబర్ 317 మీద, సిపిఆర్ రద్దు ప్రమోషన్లు టైం స్కేలు హెల్త్ కార్డ్స్ వంటి అంశాల్లో కూడా మోనం వహించారు అన్నారు. మన హక్కులు సాధించుకోవాలంటే నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోనీ ఉపాధ్యాయులు ఉద్యోగులు హర్షవర్ధన్ రెడ్డికి మద్దతు తెలిపాలని అన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి

### -సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి. నాగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మంగపతిరావు భవన్లో ఏర్పాటు చేసిన పార్టి మండల కమిటి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవిభజన చట్టంలో పెర్కోన్నట్లుగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన విషయమై బడ్జెట్ కెటాయింపు చేయడంలో ఈసారికూడ రాష్ట్రప్రజలకు కేంద్రప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. రాష్ట్రం నుండి ఎనిమిదిమంది ఎంపిలుగా ప్రజలు గెలుపించుకున్నా బడ్జెట్ కెటాయింపులో కృషిచేయకపోవడం, బిజెపి పాలిత రాష్ట్రాలకు అధికబడ్జెట్ కెటాయించడం తెలంగాణ రాష్ట్రంపై సవితితల్లి ప్రేమ చూపడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు పార్టి శ్రేణులు సిద్దంకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, మల్లెల నాగమణి, కందునూరి ఈశ్వరలింగం, బొబ్బా ఉపేందర్, తాళ్ళపల్లి రమా, చింత మౌనిక, బాగం లోకేశ్వరావు, కైబాబు, చింతబాబు, కుంట రామకృష్ణ, షేక్ మౌలానా, తదితరులున్నారు.



## శివరాత్రికి ముస్తాబైన దుర్గామల్లేశ్వర గట్టు

దమ్మపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ముష్టిబండ, వడ్లగూడెం గ్రామాల మధ్య వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ భువన సుందరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం వేడుకలకు ముస్తాబైంది. 24న త్రయాహ్నిక దీక్షతో కార్యక్రమాలు ప్రారంభం కాగా ఆరోజు ఏకాదశి కావడంతో మహాగణపతి పూజ, రుద్రాభిషేకం, అమ్మవారికి పంచామృతాభిషేకం, 25న అమ్మవారికి లక్ష కుంకుమార్చన, చండీహోమం, 26న ఆలయంలోని కోనేరు వద్ద మహాకుంభమేళ పవిత్ర జలంతో స్నానాల కొరకు ఏర్పాటు చేయడం, రుద్రాభిషేక కార్యక్రమాలు, గో కల్యాణ, నవగ్రహ హోమాలు, మూలవిరాట్‌కు అన్నాభిషేకం27 ఉదయం ఆలయంలో అన్నప్రాసాద వితరణ జరుగుతాయని కావున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ధర్మకర్తలు కోరారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



నెక్కొండ మండలం పనికర శివారులోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ దేవాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మాజీ జడ్పిటిసి బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, ఏజీపీ బండి శివకుమార్, గుడి పూజారి చెవ్వ బిక్షపతి, యాదవ సంఘం పెద్దమనిషి బట్టు కొమురయ్య, చంద్రుగొండ కాంగ్రెస్ నాయకులు తమిశెట్టి సాంబయ్య, సంగాని మధూకర్, వడ్డె సురేష్, మామిళ్ల మల్లారెడ్డి, బక్కి కుమారస్వామి, శేఖర్, బత్తిని శ్రీధర్, నల్లపు రాజేందర్ పాల్గొన్నారు.

## సిద్దార్థలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిద్దార్థ గురుకులంలో 2003-04లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు స్నేహితులు పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులు ఒకే వేధికపై కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ



## రాణి రుద్రమరెడ్డి, రాణా ప్రతాప్‌రెడ్డిని పరామర్శించిన బండి సంజయ్

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



భారతీయ జనసా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డిని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్‌రెడ్డిల తల్లి గోగుల జయశ్రీ ఇటీవల మృతిచెందగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతిపట్ల తన ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్‌రెడ్డి, రత్నం సతీష్‌షా, ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంత్‌గాడ్డే బాబామహరాజ్ జయంతి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

సంత్ గాడ్గే బాబా మహరాజ్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఖమ్మంపాటి పుల్లారావు చొద్రపగినొకొ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పుల్లారావు మాట్లాడుతూ భారతదేశంలోని మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఒక భారతీయ సన్యాసి, సంఘ సంస్కర్త, సంచార బిక్షువు మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తన భక్తుల సహకారం తీసుకొని వారం వారి పండుగలు నిర్వహించేవారు. గ్రామాలలో శుభ్రత తోటి వారికి సాయపడే లక్షణం సేవ వంటి వాటిని ప్రచారం చేస్తూండేవారు. భారతదేశ వ్యాప్తంగా వివిధ రాజకీయ పక్షాలు సేవా సంఘాలు ఆయన స్ఫూర్తిగా స్వీకరించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి హరిశంకర్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకుడు మల్లయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు శేఖర్, బానోతు రమేష్‌నాయక్, దౌరుప్పుల శ్రీను, రాజ్‌కుమార్, పావిడాల రమేష్, కొండయ్య, లక్ష్మి, నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన కొలుగూరి సుమన్ తండ్రి కొలుగూరి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాబు, నాయకులు లక్ష్మణ్‌నాయక్, ఒలిగె నర్సింగరావు, పొన్నం జనార్ధన్, రవి, తిరుపతి, అనిల్, ప్రకాష్ పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## శుభకార్యక్రమాల్లో పాల్గొన్న మువ్వా, జారెలు

దమ్మపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణలు ఆదివారం మండలంలో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో గుండేవారి వివాహ వేడుకలో, ఎర్రగుంపులో తాటి వారి వివాహ వేడుకలో, టిఎం గుంపులో మడివి వారి ఓణీల వేడుకలో, నాయుడుపేటలో అన్నప్రాసన వేడుకలో, మొద్దులగూడెంలో జల్లిపల్లి వారి వివాహ వేడుకలో, ముష్టిబండలో ముస్లిం సహోదరి షాదీముబారక్‌లో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిపిఐ నాయకులు బద్దే రాములు 8వ వర్ధంతి

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

సిపిఐ సీనియర్ నాయకులు బద్దె రాములు 8వ వర్ధంతి ఆదివారం పట్టణ సమీప దొంతికుంటలో జరిగింది. రాములు స్థూపం వద్ద నాయకులు జెండా ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ బద్దె రాములు ఆయన తుదిశ్వాస వరకూ పార్టీకోసం పనిచేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, బద్దె శ్రీను, పఠాన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న మెచ్చా

దమ్మపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

ఆదివారం మండలంలో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని గుత్తవారిగూడెంలో వందేవారి రిసెప్షన్ వేడుకలో, ఎర్రగుంపులో తాటి వారి వివాహ వేడుకలో, టిఎం గుంపులో మడివి వారి ఓణీల వేడుకలో, నాయుడుపేటలో అన్నప్రాసన వేడుకలో, మొద్దులగూడెంలో జల్లిపల్లి వారి వివాహ వేడుకలో, బొగ్గం రాజులగుంపులో గుండే వార అన్నప్రసాన వేడుకలో, నాయుడుపేటలో చిన్నారి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో నాయకులు సోయం వీరభద్రం, అంకత ఉమామహేశ్వరరావు, రూప్‌సింగ్, సోయంరాజబాబు, నాగేంద్ర, రెడ్డిమల్ల నాగయ్య, శ్రీరాముల చక్రధర్‌రావ, తాటి పోతురాజు, కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీదాసాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం

## వందలాది మంది భక్తులతో ఆలయం కిటకిట మహా అన్నదాన కార్యక్రమం

*వైరా,ఫిబ్రవరి23,(ప్రభాతవార్త):*

కళ్యాణం కమనీయం శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం వైభోగం సీతా సమేత శ్రీరాముడి కళ్యాణం కమనీయంగా జరిగింది. స్వస్తశ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర మాఘమాసం దశమి లగ్నంలో లగ్నం దైవ సుమూహర్తమున అర్చకులు ఆదిత్యశర్మ ఆధ్వర్యంలో అత్యంత వేదమంత్రోచ్ఛ ప్రవచనాలతో వైరా చెరువు గట్టు అలుగులు వద్ద శ్రీదాసాంజనేయస్వామి ఆలయంలో



శ్రీసీతారాముల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుకను వందలాది మంది భక్తులు కనులారా తిలకించి పునీతులయ్యారు. ఉదయం 7.30గంటల నుండి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజా కార్యక్రమాలు 9గంటలకు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం



12గంటలకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు చింతనిప్పు వెంకటయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, మున్సిపాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, సాయిబాబా మందిర కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ ప్రారంభించి భక్త మహాశయులకు కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమానికి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకలకు మండలంలోని నలుమూలల నుండి వందలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీసీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. తమ కోర్కెలను తీర్చాలని వేడుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు చింతనిప్పు వెంకటయ్య, చెరుకూరి శ్రీనివాసరావు, మన్నేపల్లి ప్రదీప్, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ నుండి భక్తులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ



కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కొత్తా వెంకటేశ్వరరావు, శారద దంపతులు వనమా చిన్ని దంపతులు, మిట్టపల్లి వెంకటరమణ దంపతులు, మిట్టపల్లి శివనాగభూషణం దంపతులు, ఏలూరు వెంకటేశ్వరరావు దంపతులు, పైడిపల్లి జగన్మోహన్‌రావు, శ్రావణి దంపతులు, ఏలూరి నర్సింహారావు దంపతులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ ఐర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్‌లు శ్రీరామనేని రామస్వామి, షేక్ సోందు సాహెబ్, నిర్వాహకులు ఊరుకొండ వెంకటేశ్వరరావు, కొత్తూరు రమణ, సూర్యదేవర శ్రీధర్, మన్నేపల్లి ప్రదీప్, తాళ్లపల్లి కృష్ణ, వాసిరెడ్డి రమేష్, పరుచూరి రాము, డివిఎస్.నారాయణ, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, వై.బుచ్చిరామారావు, గజ్జల కృష్ణమూర్తి, పిల్లలమర్రి శ్రీకాంత్, మిట్టపల్లి నర్సింహారావు, తన్నీరు కృష్ణవేణి, శేషుకుమారి తదితరులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించారు.

## తలసేమియా చిన్నారులకు యువకులు రక్తదానం



*కారేపల్లి: ఫిబ్రవరి 23 ప్రభాతవా ర్త*

రక్తం కొరతతో తలసేమియా చిన్నారులు ఇబ్బందులు పడుతుండడంతో కారేపల్లి యూత్ అధ్వర్యంలో రక్తదానం చేశారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద కారేపల్లి యువకులు ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసి సేవా గుణాన్ని చాటుకున్న యువతను . అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో యువత ముందుంటున్నారని అన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత ఉందన్న విషయం తెలిసి యువతను ప్రోత్సహించి రక్తదానం చేయించామని తెలిపారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయడం ద్వారా తలసేమియా చిన్నారుల జీవితాలను కాపాడడంతో పాటు ప్రమాదాల్లో గాయపడిన వారికి, అత్యవస చికిత్సల్లో రక్తం అవసరమైన వారి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత రాకుండా సమాజం వారికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరు రవి చందర్, తదితరులు పాల్గొన్నారు.

## నుతన దంపతులను ఆశీర్వదించిన జిల్లా మైనార్టీ నేత

*కారేపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త,*



సి ం గ ే ం ణి మండలం. కారేపల్లి గ్రామం చెందిన ముస్లిం బజార్ చెందిన షేక్ ఖాదీర్ వివాహా కార్యక్రమం ఖమ్మంలో ఎంబి గార్డెన్ నందు ఆదివారం జరుగగా జిల్లా బి ఆర్ఎస్ మైనారిటీ నాయకులు గౌసుద్దీన్ నూతన దంపతులను అశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు న జీర్ పటేల్ మోసిన్ యాకూబ్ నసీద్ అహ్మద్ఎండి కలియుల్లా ఖాన్ కాజా తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ ఆశీస్సులు అందరికి ఉండాలి



*కారేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త..*

మండల అధికారుల అనుమతితోనే సేవాలాల్ జయంతి కార్యక్రమం నిర్వహించామని ఎలాంటి ఆక్రమణలు చేపట్టకుండా ప్రశాంతమైన వాతావరణం లో జరుగుతున్న దైవ కార్యక్రమాలపై ఫిర్యాదు చేయడం సబబు కాదని గిరిజన లంబాడా సంఘం నాయకులు బానోతు రాములు నాయక్ వాంకుడోత్ గోపాల్ నాయక్ భూక్య హరినాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూసంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సేవాలాల్ ఆశీస్సులు ఉండాల సంఘం నాయకులు అన్నారు. సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు అధికారికంగా పురస్కరించుకొని వైభవంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహా భోగ్ భండారో, మహా అన్నప్రసాదాన్ని ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ఉత్సవాలకు హాజరైన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక (లైవ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, బంజారా నాయకులు, అధికారులు, అనాధికారులు, ఇతర కులవర్గాల నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ అందరి సమక్షంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరమన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో భాగంగా ఉత్సవాలు జరుగుతున్న సమయంలో కొన్ని కులసంఘాల వారు కార్యక్రమం మధ్యలో స్థలాన్ని ఆక్రమించారని వినతి పత్రాలు అందించడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఆదేశాలిచ్చిందన్నారు. ఆరాధ్య దైవాన్ని కించపరిచే వాక్యాలు చేస్తే సహించేది లేదని, కులాలు వేరైనా దేవుడు ఒక్కడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మండల అధ్యక్షుడు ఆంగోత్ రవి (ఠాగూర్) నాయక్, లంబాడీల ఐక్యవేదిక (లైవ్) మండల అధ్యక్షుడు బానోత్ కళ్యాణ్ నాయక్, బంజారా సంఘం, సేవాలాల్ కమిటీ నాయకులు బానోత్ రాములు నాయక్, భూక్య హర్యా నాయక్, బానోత్ శంకర్ నాయక్, ఇస్లావత్ రత్న నాయక్, తేజావత్ బాబురావు నాయక్, బానోత్ బాలాజీ నాయక్, వాంకుడోత్ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నేడు వైరాలో రైతు సంఘం సమావేశం

*వైరా,ఫిబ్రవరి23,(ప్రభాతవార్త):*

తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు వైరాలో జరగనున్నాయి. ఈ నేపద్యంలో సన్నాహక సమావేశం సోమవారం ఉదయం 9గంటలకు కమ్మవారి కళ్యాణ మండపంలో జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు తెలిపారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అద్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురుపై కేసు నమోదు



*కారేపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

సింగరేణి మండలం రేల కాయలపల్లి గ్రామంలో ఆదివారం పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి ఎస్సై ఎం రాజారాం తెలిపారు నిందితుల వద్ద నుండి 4500 నగదు మోటార్ సైకిల్ తో పాటు3సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. . ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో యువకులు సన్మార్గంలో పయనిస్తూ మరొకరికి మార్గదర్శకంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. మత్తు పదార్థాలు పేకాట లాంటి జోలికి వెళ్లవద్దని చట్టపరంగా శిక్షార్హులు అవుతారన్నారు. పేకాట ఆడుతున్న.శోభన్ బాబు కుర్స కోటయ్య బుక్య సురేష్ కుంజ సురేష్ భక్త రాజేష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎన్ రాజారామ్ తెలిపారు.

## తప్ప ఎవరిది శిక్ష ఎవరికీ

### విద్యార్థిని పరీక్ష రాయకుండానే ఇంటికి పంపిన అధికారులు

*ఖమ్మం రూరల్, ప్రభాత వార్త :*



ప్రభుత్వ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గురుకుల ఎంట్రన్స్ ఎగ్జామ్ కు పలు కారణాలతో చాలా విద్యార్థులు పరీక్ష రాకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్లోని టీఎస్ డబ్ల్యూఆర్డీసీ కళాశాలలో పరీక్ష కేంద్రంలో పలువురు విద్యార్థులు శనివారం పరీక్ష రాయకుండానే వెనుదిరిగారు. కాగా అయిదో తరగతి చదువుతన్నములకపాటి ధీరజ్ శశాంక్ అనే విద్యార్థికి టీఎస్ డబ్ల్యూఆర్డీసీలో పరీక్ష కేంద్రం పడినట్లు హాట్ టికెట్ వచ్చింది. ఆదివారం ఉదయం 11 గంటలకు పరీక్ష ఉండగా విద్యార్థి సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకున్నాడు. అయితే ధీరజ్కి హాల్ టికెట్ వచ్చినా కాలేజికి వచ్చే నామినల్రల్ పేరు లేకపోవడం, విద్యార్థి ఓఎంఆర్ షీట్ రాకపోవడంతో అధికారులు పరీక్షకు అనుమతించలేదు. దీంతో విద్యార్థి తండ్రి అధికారులను నిలదీయగా విద్యార్థి ఇన్కం సర్టిఫికెట్ లో ఆదాయం ఎక్కువ ఉండటంతోనే పైనుంచి రిజక్ట్ చేశారని చెప్పారు. ఇన్ కం ఎక్కువ ఉంటే హాల్ కూడా ఎలాట్ కాకండా ఉండాలి. హాల్ టికెట్పంపి పరీక్ష రాయకుండా చేస్తే ఎలా దీనికి ఎవరూ బాధ్యులను విద్యార్థి వాపోతున్నారు. అధికారులు చేసిన తప్పుకు తమ కుమారుడు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ స్పందించి తన కుమారుడికి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# పొరుగు దేశాలకు పిండి వంటలు

## - పల్లెల నుంచి పట్టణాలకు...

కల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో ముగ్గురు స్వయం సహాయక సంఘాల మహిళలు బృందంగా ఏర్పడి పల్లె, పట్టణ ప్రజలకు అవసరమగు పలు రకాల రుచికర పిండి వంటకాలను తయారుచేసి అనుమతులపై ఆర్డర్లపై తయారుచేసి అందిస్తున్నారు. గ్రామంలోని శ్రీ సాయిరాం స్వయం సహాయక సంఘాల సభ్యులు దేవరపల్లి కృష్ణకుమారి,హనుమంతు, సుభద్ర, మద్దినేనిఅరుణ ఉమ్మడిగా అన్ని రకాల పిండి వంటలు అరిసెలు, మిఠాయి, లడ్డూ, బూంది, చక్రాలు, కజ్జికాయలు, గవ్వలు, కాజాలు, పనస తొనలు, పప్పు చెక్క, పల్లి ఉండ, పల్లి పట్టి, కొబ్బరి బూరెలు, కొబ్బరి లడ్డూలు, సున్నుండలు, సన్నకారపు పూస, చక్రాలు, పల్లీ పకోడి, రిబ్బన్ పకోడి, వెన్న మురుకులు, సకినాలతో పాటు చట్నీలు అయిన మటన్, చికెన్, ఫిష్, టమాట, మామిడి, గోంగూర, కొరివి





పచ్చడి, నిమ్మకాయ, చింతకాయ, అల్లం పచ్చడి తదితర పిండి వంటలతో పాటు పచ్చళ్ళు తయారుచేసి ఆర్డర్లపై కల్లూరు మండలం లింగాల గ్రామంలో గత కొన్ని రోజులుగా హైద్రాబాద్, విజయవాడ, ఖమ్మం, కొత్తగూడెం, కల్లూరు, వైరాలతో పాటు అమెరికా ఇతర పొరుగు దేశాలు, రాష్ట్రాలకు రెండు రోజుల్లో తయారుచేసి ఆర్డర్లపై వారికి పార్శిల్ చేసి పంపిస్తున్నారు. కేజీల ప్రకారం ధర నిర్ణయించి రుచికరమైన వంటలను అందిస్తున్నారు. వారి నెంబర్ గ్రామాల్లో, పట్టణాలలో ఇతర దేశాల వారు తీసుకొని తయారుచేసి కార్గో, కొరియర్ సర్వీస్‌లలో పంపిస్తున్నారు. ఒక్క రోజులో బస్సులలో అడ్రస్సులతో పార్శిల్ చేసి పంపిస్తున్నారు. ఎవరికి కావాలంటే వారికి ఆర్డర్లపై పంపిస్తున్నారు. దీని వలన ఆరు నెలల్లో మూడు లక్షలకు పైగా వ్యాపారం చేసి లబ్ధి పొందినట్లు మహిళలు తెలుపుతున్నారు. ఈ విషయమై వారిని వివరణ కోరిగా స్త్రీ శక్తి, ఉషోదయ మండల సమైక్య, కల్లూరు, స్త్రీ నిధి బ్యాంక్‌ల ద్వారా ఋణాలు అందిస్తే ఇంకనూ వారికి ప్రజలందరికీ అవసరమైన వంటకాలను అందిస్తామని వారు తెలుపుతున్నారు.

# టియూసిఐ రాష్ట్ర కార్యదర్శిగా డి.శ్రీనివాసరావు ఎన్నిక

## -రాష్ట్ర కార్యవర్గంలో మరో ఇద్దరికి చోటు

తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ప్రగతిశీల హమాలీ మరియు మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డి. శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ప్రగతి శీల హమాలీ మిల్‌వర్కర్స్ యూనియన్ (టియూసిఐ) అనుబంధం తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులతో జరిగిన మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డి. శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర కార్యవర్గంలో తల్లాడకు చెందిన పఠాన్ నాగుల్‌మీరా, మల్లారంకు చెందిన దారావత్ రమణ ఎంపికయ్యారు. మొన్నటి వరకు ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘంగా ఉండగా ఇటీవల కార్మిక సంఘాలు విలీనం కావడంతో టియూసిఐగా ఏర్పడిన కార్మిక సంఘంలో తల్లాడకు ప్రత్యేకత సంతరించుకుంది. హమాలీ మిల్ వర్కర్స్ కార్మికులు మండలంలో రెండు దశాబ్దాల నుండి ఐఎఫ్‌టీయూగా అగ్రభాగాన ఉండగా కార్మికులు కూడా క్రమశిక్షణతో సంఘాన్ని పటిష్ఠపరచడంలో సఫలీకృతులయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరిగిన కార్మిక సంఘ మహాసభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన వారి వివరాలను జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా వెల్లడించారు. ఈ సందర్భంగా మండలంలో సంఘం పటిష్ఠత కోసం పనిచేస్తానని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన డి. శ్రీనివాసరావు వెల్లడిస్తూ జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేసి సమస్యల సాధన కోసం పనిచేస్తానని అన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తల్లాడకు చెందిన వారికి ప్రాతినిధ్యం దక్కడం పట్ల తల్లాడలో టియూసిఐ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.







# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

## - పథకాలు ఆలస్యమైనా అందరికి అందుతాయి

## - ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో అందరికి ఆమోదయోగ్యమైన అభ్యర్దులను బరిలో నిలిపే విధంగా నాయకులు ప్రతిపాదించాలని స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు. ఆదివారం తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన కారక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఏ విధంగా గెలిపించుకున్నారో అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అవసరమైతే అభ్యర్దులను ఎంపిక చేసే విషయంలో తాను కూడా పాల్గొంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో జాప్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని పథకాలు లబ్దిదారులకు అందజేయడంలో ఆలస్యమైనా అందరికి అందుతాయని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కొందరు కార్యకర్తలు చులకన భావంతో ఉన్నారని, ఆ విధానాలను విడనాడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు కిషోర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగం నీరజా చౌదరి, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, అడపా అనిల్ చౌదరి, గోవిందు శ్రీను, గణేశుల రవి, తుమ్మలపల్లి రమేష్, దగ్గుల నాగిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా శ్రీ సేవాలాల్ మహరాజ్ గుడి ప్రతిష్ఠ మహోత్సవం

కల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కల్లూరు మండలం రాళ్ళబంజర్ గ్రామంలో బంజారా తండా సంఘం ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ గుడి ప్రతిష్ఠ మహోత్సవం పూజా కార్యక్రమాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ క మిటి నిర్వాహకులు ఎమ్మెల్యే రాగమయికు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళ బంజర గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బంజార తండా నాయకులు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన చల్లా

తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

గార్లఒడ్డు దేవస్థానంలో బిజేపి నాయకుడు యద్దనపూడి శ్రీనివాసరావు మనుమడు శ్రీహన్స్‌ను మండల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ

తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. మూడవ రోజు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠా కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు ఆలయ అర్చకులు నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, నారాయణరావు, పాసాటి వెంకట కృష్ణ, విలాసాగరం వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నుండి ఎమ్మెల్యే ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం దేవాలయ ఆవరణలో గుర్రం శ్రీనివాసరావు ఎమ్మెల్యేను సన్మానించారు.



# కాంగ్రెస్‌కూ బీఆర్ఎస్ గతే..

## ఉద్యమకారుల సంఘం నాయకుడు బత్తుల సోమయ్య





కూసుమంచి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :

తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఉద్యమ కారుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ హయాంలో దోపిడీకి గురైందని, దానిని వ్యతిరేకించి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో అవలంభిస్తుందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుల జేఏసీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. గత ఎన్నికలలో ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి గెలిపించారని గుర్తుచేశారు. అనంతరం బత్తుల సోమయ్య మాట్లాడుతూ ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి ముఖ్యమంత్రి, మంత్రులు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు పరిచేందుకు చొరవచూపాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడమేకాకుండా, ఇస్తామన్న 250గజాల ఇంటిస్థలం కల నెరవేర్చాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలంటే ఉద్యమకారులకు, ఇతర ప్రజానీకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చితేనే కాంగ్రెస్‌కు మంచిరోజులు ఉంటాయని జోస్యంచెప్పారు. బీఆర్ఎస్ చేసిన తప్పిదమే కాంగ్రెస్ చేస్తే అంతకంన్నా మూర్ఖత్వం లేదని ఎద్దేవా చేశారు. గడిచిన 15మాసాల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే పరిస్థితి కల్పించక పోవడమే మంచిదని సూచించారు. ఇప్పటికైనా సమయం మించిపోలేదని ఇప్పటికైనా హామీలు అమలు చేస్తే స్వాగతిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రామిరెడ్డి, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవీరెడ్డి, తెలంగాణ 1969 కాలం ఉద్యమ నాయకుడు అన్వర్ పటేల్, జేఏసీ ఉపాధ్యక్షులు తుల్జార్‌రెడ్డి, జేఏసీ రాష్ట్ర డిజిటల్ మీడియా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, జేఏసీ రాష్ట్ర కోశాధికారి చంద్రన్నప్రసాద్, కళాబృందం రాష్ట్ర నాయకులు డోలక్ రాములు పాల్గొన్నారు.

## సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



కూసుమంచి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :

నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం ఫేస్ 2 కింద వరిసాగు చేస్తున్న రైతులు అధైర్య పడొద్దని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి హామీ ఇచ్చారు. ఆదివారం కూసుమంచి గ్రామంలో వరిపొలాలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అక్కడక్కడ నీటి ఎద్దడి ఉన్నకారణంగా ఎత్తిపోతలనుంచి నీరు రెండు, మూడు రోజులలో విడుదల కానున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో రైతులంతా సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లిఫ్ట్ మరమ్మతులు పూర్తయ్యాయని, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నీటి విడుదల షెడ్యూల్ ముందస్తుగా తెలియపరుస్తున్నామని తెలిపారు.

## పుల్లారెడ్డికి కాంగ్రెస్ నాయకుల నివాళి




కూసుమంచి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :

బుస్సా పుల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్యా సురేష్‌నాయక్ అన్నారు. కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బుస్సా మాధవరెడ్డి తండ్రి పుల్లారెడ్డి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న సురేష్‌నాయక్ ఆదివారం మాధవరెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, సురేష్‌నాయక్, దేగల మల్సూర్, బెల్లంకొండ కిరణ్, భూపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు నిర్వహించండి...

## ప్రయాణీకులు, వాహనదారుల అవస్థలను నియంత్రించండి... రోడ్డు ప్రమాదాలను అరికట్టండి... ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విన్నవించిన బాదావత్ శ్రీనివాస్



కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్ నుంచి ఏన్కూర్ వెళ్ళే రహదారి, ఖమ్మం నుండి ఇల్లందు,తాళ్లగూడెం నుండి పింజరమడుగు వెళ్ళే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం కామేపల్లి మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్ ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు లిఖితపూర్వకంగా విన్నవించారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రోకోలు,పాదయాత్రలు నిర్వహించిన సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం లేకపోయిందని వాపోయారు. అనంతరం బాదావత్ శ్రీను మాట్లాడుతూ... 3 రహదారులు పూర్తిగా ధ్వంసమై ఉన్నాయని, ఆయా రహదారులపై ప్రయాణీకులు తమ ప్రాణాలను గుప్పెట్లో పట్టుకొని తమ అవసరాల కోసం వెళ్ళవలసి వస్తుంద`ని, ఇప్పటికే చాలా మంది ప్రయా ణీకులు క్రిందపడి గాయాల పాలై య్యారని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి రోడ్లకు మరమ్మత్తులు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి ఆయా రోడ్ల మరమ్మత్తులకు కృషి చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, హరి, రాజు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల, బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు





నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంకు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైసా శంకర్, దుర్గాలక్ష్మీ కుమారుడు వివాహ మహోత్సవం కోదాడ పట్టణంలో జరుగుతుండటాన్ని పురస్కరించుకుని ఆదివారం నూతన వధూవరులు మైసా జగదీష్, సుమలతలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్ళి ఆశీర్వదించారు. అలాగే, నూతన వధూవరులు మైసా జగదీష్, సుమలతలను రాష్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వేర్వేరుగా వెళ్ళి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల అంజనీ, కడియాల శ్రీనివాసరావు, వందనపు నాగేశ్వరరావు, కొడాలి గోవిందరావు, కడియాల నరేష్, మండల బిఆర్ఎస్ నాయకులు నెల్లూరి లీలాప్రసాదు, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహారావు, సిద్దేశ్వరరావు, నర్సింహారావు, యర్ర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుంది



నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళ్ళలా అండగా, భరోసాగా ఉంటుందని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండే కార్యక్రమంను చేపట్టారని ఆయన చెప్పారు.

ఆదివారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఇటీవల గువ్వలగూడెం గ్రామంలో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాతంగి అశోక్ మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబ సభ్యులకు ప్రమాద భీమాగా రూ.2లక్షలు నదగు చెక్కును ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ డైరక్టర్ నంబూరి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వెంకటనారాయణ, వంగూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీ సెట్ పరిక్షా కేంద్రంను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

<u>*కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*</u> నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి, 6,7,8,9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు. విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.





## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి: కలెక్టర్

<u>*కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*</u>



ఫిబ్రవరి 24వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రతిభా ప్రోత్సాహ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో

<u>*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*</u>



పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసి భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలు రాయడానికి ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు గిరిజన పిల్లల జీవితానికి తొలిమెట్టు అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు పాల్వంచలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ప్రతిభా ప్రోత్సాహ పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పిల్లలు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు చేస్తూ ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి పూర్తి అయిన తర్వాత పై చదువులు చదవడానికి మీరు ఎన్నో రకాల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాయవలసి ఉంటుందని ఆ పరీక్షలు సులభంగా రాయడానికి ఈ ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు, స్పెషలాఫీసర్లు పిల్లలు వారె సొంతంగా వారి మేధాశక్తిని పదును పెట్టి పరీక్షలు రాసేలా చూడాలని, ఎవరు వారికి సహకారం అందించవద్దని అన్నారు. గ్రూప్ పరీక్షలు ఎంత పగటి బందీగా నిర్వహిస్తామో ఆ విధంగా ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు నిర్వహించాలని స్క్వాడ్, స్పెషలాఫీసర్ ఏటిడిఓ అశోక్‌కు ఆదేశించారు. ఈ పరీక్షలు రాయడం వలన విద్యార్థిని విద్యార్థులకు జేఈఈ, నీట్ ,ఎంసెట్ ఇతర కాంపిటేటివ్ ఎంట్రెన్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని, భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని మీ యొక్క తెలివితేటలను రంగరించుకొని ఈ పరీక్షలు బాగా రాసి మంచి మెరిట్ తెచ్చుకోవాలని, మెరిట్ తెచ్చుకున్న విద్యార్థినీ విద్యార్థులకు పై చదువులకు తప్పనిసరిగా ఐటిడిఏ ద్వారా సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం పిల్లల స్టడీ అవర్స్ క్లాసును పరిశీలించి పిల్లలు వెనుకబడ్డ సబ్జెక్టులలో ఎవరు ఉన్నారో వారిని గుర్తించి వారు బాగా చదివేలా సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారు చదివే విధివిధానాలను హెచ్ఎం పరిశీలించి సబ్జెక్ట్ టీచర్లు స్టడీ అవర్స్ సక్రమంగా జరిగేలా సూచనలు సలహాలు ఇచ్చి పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ మైనర్ రిపేర్ పనులను పరిశీలించి టాయిలెట్, బాత్రూములు, మైనర్ రిపేర్లు పనులు నాణ్యతగా ఉండేలా చేయించుకోవాలని హెచ్ఎంకు సూచించారు. ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలకు 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 48 మంది హాజరయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బద్రు మరియు సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల

<u>*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*</u>



పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీ సీతానగర్ కాలనీలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలు ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. చివరోజు ఆదివారం ప్రతిష్టాంగ హోమము, నిత్యపూజ, రత్నన్యాసం, యంత్ర, విగ్రహప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వా లవిగ్రహప్రతిష్ట పూజల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో విగ్రహప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు నామేపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ కృష్ణ, సిరికొండ రవి, కెలోత్ ప్రేమ్ కుమార్, బిమానపల్లి జయమ్మ, గుగులోత్ శంకర్, చల్లు వెంకన్న, మహేష్, రౌతు రామారావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఏడీఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి కృషిచేసిన" కృష్ణమూర్తి"

### నేడు గంగారంలో రాచమల్ల దశదిన కార్యక్రమం..

<u>*సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*</u>



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ స్వర్గీయ జలగం వెంగళరావు కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ రాచమల్ల కృష్ణమూర్తి నాడు గంగారం సర్పంచ్ గా పదవిలో బిసి దళిత గిరిజన పేద బడుగుబలహీన బీసీ వర్గాల ప్రజలకు గూడు లేని వారికి ఇందిరమ్మ గృహాలను ఏర్పాటు చేసి నీడ కల్పించారు. అదేవిధంగా పంచాయతీకి వచ్చినటువంటి నిధులతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించారు. అనంతరం ప్రభుత్వఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యా అవకాశాన్ని కల్పించి వారిని ఉన్నత స్థానానికి తీసుకొచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు పట్ల ఆసక్తిని కల్పిస్తూ వారిని మండల జిల్లా రాష్ట్రస్థాయి లో రాణించే విధంగా తీర్చిదిద్ది పాఠశాలలో పేరు తెచ్చుకోవడంతో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమూర్తి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు తీసుకొని ఉపాధ్యాయ వృత్తికే పేరు తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో గంగారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా రాచమల్ల కృష్ణమూర్తి కొనసాగుతున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం గురై తాను మరణానంతరం నేత్రాలను ఇతరులకు దానంగా ఇవ్వాలని రాతపూర్వకంగా కుటుంబీకులకు తెలియజేసిన కృష్ణమూర్తి సూచన మేరకు వారి కుమారులు నేత్రాలను సైతం ఖమ్మం నేత్రాలయానికి మరణించిన అనంతరం ఇచ్చి తండ్రి కోరిక నెరవేర్చారు. నేడు కృష్ణమూర్తి దశదిన కార్యక్రమాలు ఆయన స్వగ్రామమైన గంగారంలో నిర్వహించడానికి కుటుంబీకులు ఏర్పాటు చేశారు.

# సామినేని నాగమణి మృతి బాధాకరం

### మాజీ మంత్రి పువ్వాడ దిగ్భ్రాంతి


<u>*క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*</u> జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి మృతి బాధాకరమని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఖమ్మంలో నివాసం ఉంటున్న ఆమెగుండెపోటుకు గురై మృతి చెందారు, మృతదేహాన్ని ముదిగొండ మండలం మేడేపల్లి స్వగ్రామానికి తరలించారు, సమాచారం



తెలుసుకున్న వెంటనే అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ సందర్భంగా మృతురాలి భర్త హరిప్రసాదు ను భుజం తట్టి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు, గతంలో హరిప్రసాద్ ఖమ్మంవిజయ డైరీ చైర్మన్ గా పనిచేసిన హాయంలో డైరీ అభివృద్ధికి రైతుల పట్ల మంచి సంబంధాలు కలిగిన వారని గుర్తు చేసుకున్నారు, నాగమణి మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే ఆయన అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి కడసారి వీడ్కోలు పలికారు

## డైరెక్టర్ (ఆపరేషన్స్)గా భాద్యతలు చేపట్టిన ఎల్.వి.సూర్యనారాయణ

<u>*కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*</u>




శ్రీరాంపుర్ ఏరియా జనరల్ మేనేజర్ గా పనిచేస్తూ ఇటీవల సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్ )గా నియమితులైన ఎల్.వి. సూర్యనారాయణ ఆదివార మున సింగరేణి ప్రధాన కార్యాల యములోని డైరక్టం (ఆపరేషన్స్ )ఛాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, డైరెక్టర్(ఆపరేషన్స్ )ఎల్.వి.సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.